


# ప్రజాప్రశ్న
తెలుగు దినపత్రిక




సంపుటి: 4 సంచిక: 89, పేజీలు - 08

ఆదివారం, జులై 28, 2024 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

## యువతపైనే ఎక్కువగా ఫోకస్

**- నీతి ఆయోగ్ సమావేశ అజెండా ఇదే**



**- నీతి ఆయోగ్ లో కీలక ప్రసంగం చేసిన ప్రధాని మోదీ**

**- 2047 నాటికి వికసిత భారత్ సాకారం అవుతుందని ధీమా**

**- అన్ని రాష్ట్రాల సహకారంతో లక్ష్యాన్ని సాధిస్తామని వెల్లడి**

**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో ఢిల్లీ వేదికగా నీతి ఆయోగ్ సమావేశం నిర్వహించారు. ఈ భేటీలో ప్రధాని మోదీ కీలక అంశాలు చర్చించారు. నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ, ముద్ర రుణాలతో పాటు ప్రధాన మంత్రి విశ్వకర్మ, ప్రధాన మంత్రి స్వనిధి లాంటి పథకాల్లో సంస్కరణలు చేయాల్సిన అవసరముందని మోదీ స్పష్టం చేశారు. వీటితో పాటు క్రిమినల్ జస్టిస్ సిస్టమ్‌లో మార్పులు చేయాలని తేల్చి చెప్పారు. తద్వారా భారత సమాజంలోనే కాకుండా ఆర్థిక వ్యవస్థనూ మార్చేందుకు అవకాశం లభిస్తుందని వెల్లడించారు. ఇదే సమయంలో దేశ యువత గురించి కూడా మోదీ ప్రస్తావించారు. ప్రపంచంలోనే అత్యధిక వర్క్‌ఫోర్స్ ఉన్న దేశం భారత్ మాత్రమేనని, దీన్ని దృష్టిలో పెట్టుకుని యువతలో నైపుణ్యాలు పెంపొందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. నైపుణ్యాలతో పాటు పరిశోధన, ఆవిష్కరణలు, ఉద్యోగాల కల్పనపై దృష్టి పెట్టాలని అన్నారు. ఈ మేరకు నీతి ఆయోగ్ అఫీషియల్ ఎక్స్ అకౌంట్‌లో ఈ వివరాలు వెల్లడించారు. 2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్యం సాధించడంలో రాష్ట్రాలు కీలక పాత్ర పోషించాలని సూచించారు మోదీ.

6లో ▶

# ఒవైసీకి రేవంత్ ఆఫర్

**- అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి సంచలనం**

**- కొడంగల్‌లో ఒవైసీ పోటీ చేస్తే తానే గెలిపిస్తానని హామీ**

**- అంత ఆసక్తి లేదంటూ తిరస్కరించిన అక్బరుద్దీన్**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో ఓవైపు ఎడతెరపిలేని వర్షాలతో వాతావరణం వణికిస్తుండగా మరోవైపు అసెంబ్లీలో నేతల కామెంట్లు, కౌంటర్లతో బడ్జెట్ సమావేశాలు వాడీ వేడీగా సాగుతున్నాయి. అధికార ప్రతిపక్ష నేతలకు మధ్య మాటల తూటాలు పేలుతున్నాయి. బడ్జెట్ మీద జరుగుతున్న చర్చ సందర్భంగా అధికర పక్షం మొత్తం ఒకవైపు, ప్రతిపక్ష పార్టీ నుంచి హరీష్ రావు ఒకవైపుగా మాటల యుద్ధమే నడిచింది. సభ మొత్తం హాట్ హాట్‌గా జరుగుతున్న వేళ ఓ ఇంట్రెస్టింగ్ సన్నివేశం చోటుచేసుకుంది. ఎంఐఎం ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఒవైసీకి, సీఎం రేవంత్ రెడ్డికి మధ్య అసక్తికర సంభాషణ జరిగింది. హైదరాబాద్‌లో మెట్రో విస్తరణ పనులపై మాట్లాడిన అక్బరుద్దీన్ ఒవైసీ పాతబస్తీకి మెట్రో రైలును విస్తరించాలని డిమాండ్ చేశారు. తమతో తొమ్మిదేళ్ల పాటు కలిసి ఉన్న కేటీఆర్, తెస్తున్నాం తెస్తున్నామంటూ టైంపాస్ చేశారు తప్ప ముందడుగు వేయలేదని అసహనం వ్యక్తం చేశారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి సీఎంగా ఉన్న సమయంలో హైదరాబాద్‌కు మెట్రో కావాలని తానే డిమాండ్ చేశానని ఆయనతో కలిసి ఢిల్లీకి కూడా వెళ్లినట్లు వివరించారు. చివరకు పోరాడి తీసుకొచ్చామని కానీ తన ప్రాంతంలోనే ఇప్పుడు మెట్రో సేవలు లేవని ఇంతకంటే ఘోరం మరొకటి ఉండదు అంటూ అక్బరుద్దీన్ చెప్పుకొచ్చారు. ఈ క్రమంలో అక్బరుద్దీన్ ఒవైసీకి సమాధానం ఇచ్చిన సీఎం రేవంత్ రెడ్డి పాతబస్తీ మెట్రోకే ఎక్కువ నిధులు కేటాయించామన్నారు. నాలుగేళ్లలో పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. వచ్చే ఎన్నికల్లో అదే మెట్రోలో వచ్చి పాతబస్తీలో ఓట్లు అడుగుతామని తెలిపారు. వీలైతే పాతబస్తీలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలని అక్బరుద్దీన్‌ను రిక్వెస్ట్ చేస్తామని చెప్పుకొచ్చారు. అలా అయితే మరి నా పరిస్థితేంటని అక్బరుద్దీన్ ప్రశ్నించగా అసెంబ్లీ సాక్షిగా బంపర్ ఆఫర్ ఇచ్చారు. అక్బరుద్దీన్ ఒవైసీని కాంగ్రెస్ బీ ఫామ్‌పై కొడంగల్ నియోజవర్గం నుంచి పోటీ చేస్తే గెలిపించే బాధ్యత తాను తీసుకుంటానని రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. చీఫ్ ఎన్నికల ఏజెంట్‌గా ఉండి అక్బరుద్దీన్‌ను గెలుపు కోసం కృషి చేస్తానని చెప్పుకొచ్చారు. తాను పోటీ కూడా చేయనని చెప్పుకొచ్చారు. వచ్చే సభలో అక్బరుద్దీన్‌ను డిప్యూటీ సీఎం పదవి ఇచ్చి తన పక్కనే కూర్చోబెట్టుకుని కేటాయింపులు తనతోనే చెపిస్తానంటూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డి ఇచ్చిన ఆఫర్‌పై స్పందించిన

6లో ▶

## ఏపీకి కొత్తగా ఇచ్చిందేమీ లేదు


**- కొత్త డయాఫ్రం వాల్ నిర్మాణంపై క్యాబినెట్ నోట్ ను సీఆర్ పాటిల్ కు అందించినట్లు వివరణ**

**- పోలవరం ప్రాజెక్టు ఖర్చులకు ఇన్వెస్ట్ మెంట్ బోర్డు ఆమోదం లభించిందని వెల్లడి**

**- భేటీ ముగిసిన అనంతరం ప్రెస్ మీట్**

**- అనంతరం కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్ తో భేటీ**

**- ఢిల్లీలో నీతి ఆయోగ్ సమావేశంలో పాల్గొన్న చంద్రబాబు**



**న్యూఢిల్లీ / అమరావతి (ప్రశ్న న్యూస్)** కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్ గురించి దేశవ్యాప్తంగా చర్చ నడుస్తోంది. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్, బిహార్ రాష్ట్రాలకు అధిక ప్రాధాన్యం ఇచ్చారని విమర్శలు వస్తున్నాయి. ఏపీ రాజధాని అమరావతికి రూ.15000 కోట్లు కేటాయింపు, బిహార్‌లో రోడ్లు, ఇతర మౌలిక సదుపాయాల కల్పనకు రూ.26,000 కోట్లు బడ్జెట్‌లో కేటాయించడంతో ఈ విమర్శలు వచ్చాయి. ముఖ్యంగా ఇండియా కూటమి నేతలు దీనిపై విమర్శలు గుప్పించారు. ప్రతిపక్షాలు అధికారంలో ఉన్న రాష్ట్రాలపై కేంద్రం సీతకన్ను వేసిందంటూ ఆరోపించారు. ఈ నేపథ్యంలో ఈ ఆరోపణలపై ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు స్పందించారు. నీతి ఆయోగ్ సమావేశంలో పాల్గొనేందుకు ఢిల్లీకి వెళ్లన చంద్రబాబు సమావేశం ముగిసిన

6లో ▶

**దోకా లేకుండా ఉన్న తెలంగాణ ప్రజలను**

## కాంగ్రెస్ ధోకా ఇచ్చింది

**- బడ్జెట్ ప్రసంగంలో హరీశ్ విమర్శలు**



6లో ▶

## మా గ్యారెంటీల సంగతి సరే, పదేళ్లలో మీరేం చేశారు

**- అసెంబ్లీలో భట్టి విక్రమార్క కీలక వ్యాఖ్యలు**

**- 20 ఏండ్లు కాంగ్రెస్ పార్టీనే అధికారంలో ఉంటుందని ధీమా**

**- 2035 వరకు ప్రణాళిక సిద్ధం చేసామన్న డిప్యూటీ సీఎం**

**- ఐదేళ్లు ఏదో గడిపేద్దామని రాలేదంటూ వివరణ**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆరు నెలలు కూడా ఉండదు బయటివాళ్లేవరూ అవసరం లేదు వాళ్లలో వాళ్లే కొట్టుకుని చివరికి సర్కారును కూల్చేసుకుంటారంటూ ప్రతిపక్షాలు ఎన్నో కామెంట్లు చేసిన విషయం తెలిసిందే. అయితే ప్రస్తుతం ఇచ్చిన హామీలను వరుసగా అమలు చేసుకుంటూ సంచలన నిర్ణయాలతో దూసుకుపోతోంది. ఈ క్రమంలోనే అసెంబ్లీలో తొలిసారిగా పూర్తిస్థాయి బడ్జెట్ ప్రవేశపెట్టగా ఇందులో అభివృద్ధికి, సంక్షేమానికి

6లో ▶

## బ్యారేజీకి ఏం జరిగినా ప్రభుత్వ కుట్ర ఫలితమే

**- కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు**



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. మేడిగడ్డ బ్యారేజీ పిల్లర్లు కుంగిపోవడానికి కాంగ్రెస్ కుట్ర ఉందనే అనుమానులు ఉన్నాయంటూ కీలక ఆరోపణలు చేశారు. మూడు పిల్లర్లు కుంగటం అంటే అనుమానం వస్తోందని అన్నారు. నిర్మాణంలో లోపం కారణంగా ఏదైనా ప్రమాదం జరిగితే మొత్తం ప్రాజెక్ట్‌కు జరగాలి అన్న అభిప్రాయం వ్యక్తం చేశారు. లక్షల క్యూసెక్కుల వరద వచ్చిన

6లో ▶

## పవన్ కళ్యాణ్ రూటే సెపరేటు

**- పాలనలో మార్క్ చూపిస్తున్న పవన్**

**- కార్యాలయానికి వచ్చిన అర్జీల పరిశీలన**

**- ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించిన పవన్**



**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఏరు దాటే దాకా ఓడ మల్లన్న, ఏరు దాటిన తర్వాత బోడి మల్లన్న రాజకీయ నేతల తీరు ఇలాగే ఉంటుంది. ప్రచారం సమయంలో ఓట్ల కోసం అనేక మాటలు చెప్పే నేతలు ఆ తర్వాత వాటిని మరిచిపోతుంటారు. అలాగే పరిష్కరిస్తామంటూ ప్రజల నుంచి అర్జీలు తీసుకునే నేతలు వాటిని ఏ మాత్రం చూస్తారనేదీ డౌటనుమానమే. కానీ ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆ విషయంలో తన రూటే సెపరేటు అని నిరూపించుకున్నారు. తన కార్యాలయానికి వచ్చిన ప్రతి అర్జీని పరిశీలిస్తూ వాటి పరిష్కారానికి ప్రయత్నిస్తున్నారు. శనివారం తన కార్యాలయానికి వచ్చిన పవన్ కళ్యాణ్ ప్రజల నుంచి వచ్చిన వినతులను పరిష్కరించే పనిలో పడ్డారు. అధికారులతో సమావేశమైన పవన్ కళ్యాణ్ రాష్ట్రంలోని ప్రతి మూల నుంచి తన కార్యాలయానికి వచ్చిన అర్జీలను పరిశీలించారు. శనివారం ఉదయం నుంచి కార్యాలయ సిబ్బందితో కలిసి ప్రతి అర్జీని చదువుతూ వాటికి పరిష్కార మార్గాలు వెతికే

6లో ▶

## కేసీఆర్ బాటలోనే రేవంత్

**- బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు**



కరీంనగర్ (ప్రశ్న న్యూస్) కాంగ్రెస్ ప్రభుత్వం బ్రోకర్లకు కమీషన్లు ఇచ్చి మర్చంట్ బ్యాంకర్స్ ద్వారా అధిక వడ్డీలకు రూ.వేల కోట్లు అప్పులు తెచ్చే కుట్రకు తెరతీసిందని కేంద్ర మంత్రి బండి సంజయ్ సంచలన ఆరోపణలు చేశారు. కరీంనగర్‌లో శనివారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన సీఎం రేవంత్ రెడ్డిపైనా విమర్శలు చేశారు. అధిక వడ్డీలకు అప్పులు తీసుకురావడం వల్ల రాష్ట్ర ప్రజలపై

6లో ▶

## మీకెందుకు సంఘీభావం ప్రకటించాలి.?

**- జగన్‌కు షర్మిల సూటి ప్రశ్న**



అమరావతి (ప్రశ్న న్యూస్) వైఎస్సార్‌సీపీ ఢిల్లీలో చేసిన ధర్నాకు కాంగ్రెస్ మద్దతు ఇవ్వకపోవడంపై ఏపీ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ చేసిన వ్యాఖ్యలకు ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల కౌంటర్ ఇచ్చారు. కాంగ్రెస్ ఎందుకు మద్దతు తెలియజేయాలంటూ ఎక్స్ (ట్విట్టర్) వేదికగా షర్మిల ప్రశ్నించారు. 'కాంగ్రెస్ పార్టీ ఎందుకు రాలేదో సమాధానం చెప్పాలంటున్న జగన్ గారు మీ ధర్నాకు సంఘీభావం ఎందుకు ప్రకటించాలి?. పార్టీ ఉనికి కోసం ఢిల్లీలో కపట నాటకం ఆడినందుకా.? వ్యక్తిగత హత్యకు రాజకీయ రంగు పులిమినందుకా.?' అంటూ ప్రశ్నించారు. '5 ఏళ్ల

6లో ▶

## గోదావరికి వరద ఉద్ధృతి

**- భద్రాచలం వద్ద మూడో ప్రమాద హెచ్చరిక**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ఎగువన కురుస్తోన్న భారీ వర్షాలతో భద్రాచలం వద్ద గోదావరికి వరద ఉద్ధృతి పెరుగుతోంది. గత కొద్ది రోజులుగా తగ్గినట్టే తగ్గి మళ్లీ పెరగడంతో నదీ పరీవాహక ప్రాంత ప్రజలు ఆందోళన చెందుతున్నారు. శనివారం మధ్యాహ్నానికి నీటిమట్టం 52.20 అడుగులకు చేరగా రెండో ప్రమాద హెచ్చరిక కొనసాగించారు. తాజాగా, నీటి మట్టం 53 అడుగులకు పెరగడంతో మూడో ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. వరద

6లో ▶

## హైదరాబాద్‌ను వణికిస్తోన్న నోరో వైరస్

**- వందల సంఖ్యలో నమోదవుతున్న కేసులు**

**- ప్రజలను అప్రమత్తం చేస్తున్న జీహెచ్ఎంసీ**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ప్రపంచాన్ని వణికించిన కరోనా మహమ్మారి నుంచి పూర్తిగా కోలుకోకముందే ప్రజలను మరో కొత్త వైరస్ భయపెడుతోంది.

6లో ▶

## తర్పలిన్ కవర్స్, డిన్నర్ సెట్ లు అందజేత

**తూమురవీందర్ ఏవో**



మంథని ( ప్రశ్న న్యూస్) మంథని మున్సిపల్ పరిధిలో వర్షాల కారణంగా కూలిపోయే స్థితిలో ఉన్న ఇళ్ల వారికీ, ఇంటిలోకి నీరు చేరి ఇబ్బంది పడేవారికి రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో డిస్ట్రిక్ ప్రెసిడెంటు ఛైర్మెన్ కావేటి రాజగోపాల్ గార్ల ఆదేశాల మేరకు తర్పలిన్ కవర్స్, డిన్నర్ సెట్ ఇవ్వడం జరిగింది . మంథని మున్సిపల్ పరిది లోని కుంట సమ్మక్క, సందీప్, సుధాకర్, లచయ్య, సుగుణ లకు యివ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్మెన్ తుము రవీందర్, మంథని కాంస్టెన్సీ అద్యక్షులు మెడగోని వెంకటేష్, మెంబెర్స్ పోతరవేని క్రాంతి కుమార్, రాపర్తి అఖిల్, బిట్టు, సబ్బని సమ్మయ్య లు తదితరులు ఉన్నారు.

## పగుళ్లు వారిన ప్రాంతీయ పశు వైద్యశాల

# అధికారులు జర పట్టించుకోండి








మంథని ( ప్రశ్న న్యూస్) మంథని మున్సిపల్ పరిధిలోని ఆర్డిఓ ఆఫీస్ వెనుక సైడ్ ఉన్న ప్రాంతీయ పశు వైద్యశాల పది రోజులుగా కురుస్తున్న వర్షాలతో భవనం పూర్తిగా ఎక్కడికక్కడ ఉరుస్తూ జలమయమైంది అందులో ఉన్న ఫైల్స్ పరికరాలు పశువుల మందులు పూర్తిగా తడిచిపోవడం జరిగింది ఎవరైనా పశువులను వైద్యానికి తీసుకు వచ్చినట్లయితే చాలా ఇబ్బందికరంగా ఉండే పరిస్థితి నెలకొంది మంథని నియోజకవర్గ కేంద్రమైన మంథనిలో ఈ పశువైద్యశాల ఇలా ఉరుస్తుండడం చాలా బాధాకరం వెంటనే ఈ పెద్ద పల్లి జిల్లాలోని పశుగణాభివృద్ధి శాఖ స్పందించి భవనానికి మరమ్మత్తులు లేదా నూతన కొత్త భవనమును సాంక్షన్ చేయాలని అధికారులను ప్రజలు కోరుతున్నారు

## రైతులకు మన పరిజ్ఞానం ఉపయోగపడే విధంగా కృషి.

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**

**జిల్లా కలెక్టర్ డిప్లొమా కొర్సులు పూర్తి**

**చేసిన డీలర్లకు అభినందనలు తెలిపినారు**





మంథని ( ప్రశ్న న్యూస్) పెద్దపెల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో విత్తనాల డీలర్లకు డిప్లోమా సర్టిఫికెట్ పంపిణీ చేసినారు కలెక్టర్ .డిప్లమో కోర్సులు మనం నేర్చుకున్న పరిజ్ఞానం రైతులకు ఉపయోగపడే విధంగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అన్నారు. జిల్లా కలెక్టర్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో దేశీ శిక్షణలో భాగంగా డిప్లోమా కోర్సు పూర్తి చేసుకున్న వ్యవసాయ విత్తన డీలర్లకు సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, 48 వారాల పాటు శిక్షణ పూర్తి చేసుకుని డిప్లమా పట్టపొందిన డీలర్లు అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. డిప్లమో కోర్సులు మనం నేర్చుకున్న పరిజ్ఞానాన్ని రైతులకు ఉపయోగపడే విధంగా కృషి చేయాలని కలెక్టర్ సూచించారు2022-23 సంవత్సరం జిల్లాలో 2 బ్యాచ్ లలో మొత్తం 80 మంది ఇన్పుట్ డీలర్లకు శిక్షణ ప్రారంభించామని, వీరికి 40 వారాలపాటు ప్రత్యేక తరగతులు, 8 వారాలు క్షేత్రస్థాయి సందర్శన ద్వారా శిక్షణ అందించి మార్చి 25 నుంచి మార్చి 28 వరకు తుది పరీక్షలు నిర్వహించి వారికి వచ్చిన మార్కుల ఆధారంగా గోల్డ్ సిల్వర్ బ్రాంచ్ సర్టిఫికెట్లు అందించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ డీలర్లకు సర్టిఫికెట్లు పంపిణీ చేశారుఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆదిరెడ్డి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రియురాలి ఒత్తిడి తట్టుకోలేక

# సాఫ్ట్వేర్ ఉద్యోగి ఆత్మహత్య





శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) ప్రేమించిన యువతి పెళ్లి చేసుకుందామని ఒత్తిడి చేయడంతో కుటుంబ సభ్యులకు ప్రేమ విషయం చెప్పలేక,ప్రియురాలి ఒత్తిడి తట్టుకోలేక మానసిక ఒత్తిడితో ఓ సాఫ్ట్వేర్ ఇంజనీర్ మాదాపూర్ దుర్గం చెరువులో దూకి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన రాయదుర్గం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది.ఈ ఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. ముషీరాబాద్ కు చెందిన బాలాజీ (25) మాదాపూర్ నాలెడ్జ్ సిటీలోని ఓ ఐటీ కంపెనీలో సాఫ్ట్వేర్ ఉద్యోగిగా పనిచేస్తున్నాడు.రోజూ మాదిరిగానే ఈ నెల 24న ఉదయం ఆఫీస్ కు వచ్చాడు బాలాజీ, అయితే అర్ధరాత్రి అయిన బాలాజీ ఇంటికి చేరుకోకపోవడంతో ఆందోళనకు గురైన అతని కుటుంబ సభ్యులు బాలాజీకి ఫోన్ చేశారు.అతని ఫోన్ స్విచ్ ఆఫ్ రావడంతో స్నేహితులను విచారించారు.అయినా బాలాజీ ఆచూకీ లభించకపోవడంతో కుటుంబ సభ్యులు ఈనెల 25వ తేదిన రాయదుర్గం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు.కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తులో భాగంగా ఐటీ కంపెనీలో విచారించగా 24వ తేదీ రాత్రి 8:30 గంటలకు ఆఫీస్ నుంచి బయటకు వచ్చినట్లు గుర్తించారు. దగ్గరలోని సీసీ కెమెరాలను పరిశీలించగా మాదాపూర్ దుర్గం చెరువు కేబుల్ బ్రిడ్జి మీద నుంచి కిందికి దూకి నట్లు పోలీసులు గుర్తించారు. దీంతో అక్కడి సిబ్బంది సహాయంతో పోలీసులు దుర్గం చెరువులో గాలిస్తుండగా శుక్రవారం సాయంత్రం నీటిలో బాలాజీ మృతదేహం లభ్యం అయింది. మెడలో ఉన్న ఐడీ కార్డు ఆధారంగా మృతుడు బాలాజీగా గుర్తించారు.బాలాజీ కొంతకాలంగా యువతిని ప్రేమిస్తున్నాడు.అయితే ఆ యువతి పెళ్లి కోసం ఒత్తిడి చెయ్యగా ప్రేమ విషయం ఇంట్లో కుటుంబ సభ్యులకు చెప్పలేక బాలాజీ ఆత్మహత్యకు కారణమని పోలీసులు ప్రాథమిక అంచనాకు వచ్చారు.మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం ఉస్మానియా హాస్పిటల్ కు తరలించారు.ఈ ఘటనకు సంబంధించి రాయదుర్గం పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో మొక్కలు నాటే, మధ్యాహ్న భోజన పథకాన్ని

# పరిశీలించిన కూటమి నాయకులు







పోలవరం (ప్రశ్న న్యూస్ )పోలవరం లోని ప్రభుత్వ హైస్కూల్లో మొక్కలు నాటే కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కూటమి నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తీసుకువచ్చి పేద, మధ్య తరగతి విద్యార్థులు మెరుగైన విద్యనందించడం జరుగుతుందని ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడంతో పాటు ప్రైవేటుకు దీటుగా విద్యార్థులకు వసతులు కల్పించడానికి ప్రభుత్వం పెద్దపీట వేసిందని అన్నారు. అనంతరం చేపట్టిన మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా పాఠశాల ఆవరణలో విద్యార్థులు, అధికారులతో కలిసి మొక్కలు నాటారు.అనంతరం పాఠశాలలోని మధ్యాహ్న భోజన పథకాన్ని కూటమి నాయకులు పరిశీలించారు. పాఠశాలలో నాణ్యత రుచికరమైన భోజనాన్ని అందిస్తున్న హెచ్ఎం ను ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షులు గునపత్తి చిన్ని, జనసేన సీనియర్ నాయకులు హెచ్ఎం కె,లక్ష్మీకాంతం, ఉపాధ్యాయులు, కొణతాల ప్రసాద్, బిజెపి మండల అధ్యక్షులు కామిశెట్టి నాగరాజు, బిజెపి నాయకులు కరిబండి నాగరాజు, బండి బాబి, కుడిదాల శ్రీను, రాము మణికంఠ, రాదయ్య, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో

# ప్రీ స్కూల్ పై అవగాహన



ధర్పల్లి(ప్రశ్నన్యూస్) నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల్. దమ్మన్నపేట అంగన్వాడీ కేంద్రమ్ కోడ్ నెంబర్ 182 , రామడుగు సెక్టార్,డిచ్పల్లి ప్రాజెక్టు గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో ఈ సి సి ఈ. రోజు నిర్వహించడం జరిగింది . ఇట్టి కార్యక్రమానికి ఐసిడిఎస్ సూపర్వైజర్ సరిత హాజరు అయ్యి తల్లులందరినీ సమావేశ పరచి ప్రీ స్కూల్ పై అవగాహన కల్పించారు.పూర్వ ప్రాథమిక విద్యపై ప్రత్యేక శ్రద్ధ మూడు నుంచి ఆరు సంవత్సరాల పిల్లలకు అత్యంత నాణ్యతతో కూడిన పూర్వ ప్రాథమిక విద్యను అందించడము,జాతీయ విద్యా విధానం 2020, జాతీయ పాఠ్యప్రణాళిక ప్రారంభ దశ ,కేంద్ర మహిళా శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ విడుదల చేసిన పూర్వ ప్రాథమిక సంరక్షణ, విద్యకు సంబంధించిన నూతన జాతీయ ప్రణాళిక ఆదేశాలకు అనుగుణంగా పాఠ్యప్రణాళికలో మార్పులకు అనుగుణంగా అత్యంత ముఖ్యమైన వయసు ఆధారిత అభివృద్ధి అవకాశాలు ,అనువైన బోధనా పద్ధతులను అవలంబిస్తూ మూడు నుండి ఆరు సంవత్సరాల వయసు పిల్లలకు పూర్వ ప్రాథమిక విద్యను అందించడం ద్వారా వారిలో సమగ్ర అభివృద్ధి సులభంగా వేగంగా జరిగేలా చేయవచ్చు అని తెలిపారు. అనంతరం మూడు సంవత్సరాల పిల్లలకు అక్షరాభ్యాస కార్యక్రమము నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దమనపేట్ అంగన్వాడి టీచర్ విజయ,సునీత, గోదావరి, భారతి, శారద గ్రామంలోని తల్లులు అందరు పాల్గొన్నారు.

## హైకోర్టు న్యాయమూర్తులను మర్యాదపూర్వకంగా

# కలిసిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య







తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ ఇ,వి, వేణుగోపాల్ ని,జస్టిస్ కే సుజనా ని శనివారం రోజు ఉదయం ప్రెసిడెన్షియల్ సూట్స్ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మర్యాదపూర్వకంగా కలిశారు.యాదగిరిగుట్టలో నుతనంగా ఏర్పాటు చేసిన జూనియర్ సివిల్ ,మొదటి తరగతి జ్యూడిషియల్ మేజిస్ట్రేట్ ,కోర్టు ప్రారంభోత్సవనికి ముఖ్యఅతిథిగా విచ్చేసినసందర్భంగా వారికి పుష్పగుచ్ఛం అందజేసి శాలువా కప్పి సన్మానించారు.అనంతరం యాదగిరిగుట్ట పట్టణంలో ఏర్పాటు చేసిన కోర్టును ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పరిశీలించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, మండల, పట్టణ నాయకులు, కార్యకర్తలు, అధికారులు తదితరులు ఉన్నారు.

# అబ్దుల్ కలాంకి ఘన నివాళులు కార్పొరేటర్ మెట్టు కుమార్



పటాన్ చెరు(ప్రశ్నన్యూస్) మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా పటాన్చెరు డివిజన్ పరిధిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో ఉన్న కలాం విగ్రహానికి కార్పొరేటర్ మెట్టు కుమార్ స్థానిక బిఆర్ఎస్ నాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మెట్టు కుమార్ మాట్లాడుతూ రక్షణ రంగంలో ఇతర దేశాలతో భారత్ ఏమాత్రం తక్కువ కాదని నిరూపిస్తూ అగ్ని, బ్రహ్మోస్ వంటి అత్యాధునిక మిస్సయిల్స్ ను తయారు చేసి మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా పేరొందిన అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా వారికి ఘన నివాళులు అర్పిస్తున్నట్లుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీధర్ చారి, మాజీ వార్డ్ కమిటీ మెంబర్ నవీన్ రెడ్డి, మాజీ డైరెక్టర్ అశోక్,మాజీ డైరెక్టర్ శ్రీనివాస్, పృథ్వీరాజ్, శ్యామ్, చందు, సత్యనారాయణ, పోచారం కృష్ణ ,లక్ష్మయ్య, బిఆర్ఎస్ యూత్ వైస్ ప్రెసిడెంట్ అజ్మత్ అజ్జు, కార్ రాజు,గొల్ల కృష్ణ ,మిల్క్ రాజు, జయశ్రీ, ఉమ తదితరులు పాల్గొన్నారు.

# యాదగిరిగుట్టలో మొదటి శ్రేణి జ్యుడీషయల్ మెజిస్ట్రేట్ కోర్టు ప్రారంభం

యాదగిరగుట్ట(ప్రశ్న న్యూస్)సకాలంలో కేసుల పరిష్కారంతో పాటు అట్టడుగు స్థాయి వారికి కూడా న్యాయం సత్వరమే అందేలా కోర్టులను అభివృద్ధి చేయడం జరుగుతున్నట్లు రాష్ట్ర హైకోర్టు జడ్జి, యాదాద్రి భువనగిరి జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జి ఇ.వి. వేణుగోపాల్ అన్నారు. శనివారం నాడు ఆయన ముఖ్య అతిథిగా యాదగిరిగుట్టలో నూతన జూనియర్ సివిల్ జడ్జి, మొదటి శ్రేణి జుడీషియల్ మెజిస్ట్రేట్ కోర్టును ప్రారంభించారు. కార్యక్రమంలో గౌరవ అతిథులుగా రాష్ట్ర హైకోర్టు జడ్జి జస్టిస్ టి.వినోద్ కుమార్, రాష్ట్ర హైకోర్టు జడ్జి జస్టిస్ కె. లక్ష్మణ్, రాష్ట్ర హైకోర్టు జడ్జి జస్టిస్ శ్రీమతి కె.సుజన, హై కోర్టు రిజిస్ట్రార్ మధుసూదన్ రావు హాజరైనారు. కోర్టు ఆవరణలో హై కోర్టు న్యాయమూర్తులు మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జస్టిస్ ఇ.వి. వేణుగోపాల్ మాట్లాడుతూ సత్వర న్యాయంతో పాటు కేసులు వేగంగా పరిష్కరించడం కోసం న్యాయస్థానాలను క్రొత్తగా ఏర్పాటు చేస్తూ తదనుగుణంగా అభివృద్ధి చేయడం జరుగుతున్నదని, అందులో భాగంగా యాదగిరిగుట్టలో నూతన కోర్టు ప్రారంభించుకుంటున్నామని అన్నారు. కోర్టు శాశ్వత భవనం కోసం స్థలం ఏర్పాటుకు జిల్లా యంత్రాంగం చేస్తున్న కృషిని అభినందించారు. విద్య ద్వారా మాత్రమే సమాజంలో మార్పు వస్తుందని, వేగంగా మారుతున్న కాలంలో సోదరభావంతో మెలగడం ముఖ్యమని అన్నారు. అందరి సమన్వయంతో కేసుల సత్వర పరిష్కారం కోసం కృషి చేయాలని అన్నారు. జస్టిస్ టి.వినోద్ కుమార్ మాట్లాడుతూ పెండింగ్ కేసులను తగ్గించడానికి అందరి సహకారం ముఖ్యమని, సివిల్, క్రిమినల్ దీర్ఘకాలిక కేసులు త్వరగా పరిష్కరించేలా చూడాలని అన్నారు. జస్టిస్ కె.లక్ష్మణ్ మాట్లాడుతూ యాదగిరిగుట్ట, రాజపేట మండలాలకు సంబంధించిన కేసుల పరిష్కారానికి గాను యాదగిరిగుట్టలో నూతనంగా కోర్టు ప్రారంభించుకుంటున్నామని, యాదగిరిగుట్ట



కోర్టు పరిధికి చెందిన 1989 కేసుల బదిలీ జరిగిందని, ఇందులో 1154 సివిల్, 835 క్రిమినల్ కేసులు ఉన్నాయని తెలిపారు. కేసుల పరిష్కారానికి గాను ఈ కోర్టుకు త్వరగా ఒక న్యాయమూర్తి నియామక ప్రక్రియ జరుగుతుందని తెలిపారు. కేసులను సకాలంలో పరిష్కరించే బాధ్యత మనపై ఉందని, పెండింగ్ కేసులు తగ్గించేలా అందరూ సహకరించాలని తెలిపారు. పేదవారికి న్యాయం అందుబాటులో ఉండేలా, వారికి న్యాయ వ్యవస్థ మీద నమ్మకం పెరిగేలా చేయడం, గ్రామీణ ప్రాంతాలలోని వారికి న్యాయం అందేలా చూడడం అందరి బాధ్యత అని అన్నారు. జస్టిస్ కె.సుజన మాట్లాడుతూ కేసుల పరిష్కారం ఇంకా సులభతరం చేయడం కోసం ప్రాచుర్యం కలిగిన యాదగిరిగుట్టలో కోర్టు ప్రారంభం కావడం సంతోషించదగిన విషయమని అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ. జయరాజు మాట్లాడుతూ కోర్టు ఏర్పాటులో గౌరవ ఉన్నత న్యాయస్థానం త్వరితగతిన చర్యలు తీసుకొని తగిన సూచనలు ఇచ్చిన దానిపై నూతన కోర్టు ఏర్పాటుచేయటం జరిగిందని, కేసుల భారం ఆలేరు కోర్టుపై తగ్గి కేసుల సత్వర పరిష్కారానికి దోహద పడుతుందని తెలిపారు.



యాదాద్రి న్యాయవాదుల సంఘం అధ్యక్షులు గుడ్ల స్వామి మాట్లాడుతూ యాదాద్రిలో మేజిస్ట్రేటు కోర్టు ఏర్పాటు కోసం కృషి చేసినట్లు, దీనికై ఉన్నత న్యాయస్థానం తక్షణ చర్యలు తీసుకున్నట్లు, ఈ కార్యక్రమములో న్యాయవాదుల అందరి కృషి ఉన్నదని తెలిపారు. అనంతరం న్యాయమూర్తులను వివిధ బార్ అసోసియేషన్స్ ప్రతినిధులు సన్మానించారు. కార్యక్రమంలో ప్రధాన సీనియర్ సివిల్ జడ్జి వి.మాధవిలత, ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి డి.నాగేశ్వర్ రావు, జిల్లా కలెక్టర్ హనుమంత్ కే.జండగే, అదనపు జూనియర్ సివిల్ జడ్జి జి.కవిత, రామన్నపేట ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి ప్రదీప్, అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఎస్.చందన, ఆలేరు జూనియర్ సివిల్ జడ్జి మరియు నూతన యాదాద్రి కోర్టు ఇంచార్జి జూనియర్ సివిల్ జడ్జి ఎస్.సుమలత, చౌటుప్పల్ జూనియర్ సివిల్ జడ్జి మహతి, డిప్యూటీ పోలీసు కమీషనర్ రాజేశ్ చంద్ర, యాదాద్రి న్యాయవాదుల సంఘం కార్యదర్శి శ్రీహరి, న్యాయవాదులు, రామన్నపేట బార్ అసోసియేషన్ అధ్యక్షులు యం.ఎ.మజీద్, భువనగిరి అధ్యక్షులు బి. హరినాథ్, ప్రతినిధులు పాల్గొన్నారు.

# మున్సిపల్ సిబ్బంది దూడల నరసింహ కుటుంబానికి ఆర్థిక సహాయం

## కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ ముక్కెర్ల మల్లేష్ యాదవ్



యాదగిరిగుట్ట (ప్రశ్న న్యూస్) మన మిత్రుడు ఎనిమిదో వాడు సంబంధించిన వ్యక్తి మున్సిపల్ సిబ్బంది దూడల నరసింహ అకాల మరణానికి గురవడం చాలా బాధాకరమైన విషయం.వారు ఇక లేరనే విషయం నా మనసుని చాలా కలింపజేస్తుంది. వారి కుటుంబాన్ని కలిసి వారిని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు 5000



రూపాయల ఆర్థిక సహాయం చేసిన కౌన్సిలర్ ముక్కెర్ల మల్లేష్ యాదవ్.

# పరిశ్రమలో ప్రమాదవశాత్తు కార్మికుడి మృతి

## కార్పొరేటర్ చొరవతో మృతుని కుటుంబానికి నష్ట పరిహారం

పటాన్ చెరు(ప్రశ్నన్యూస్) పటాన్చెరువు డివిజన్ పరిధిలో ఉన్న నవరత్న ఎలాయ్ క్యాస్టింగ్ పరిశ్రమలో ప్రమాదవశాత్తు ఒరిస్సాకు చెందిన కార్మికుడు మృతిచెందాడు.యాజమాన్యం మృతుని కుటుంబానికి ఎలాంటి పరిహారం ఇవ్వకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో కుటుంబ సభ్యులు కార్పొరేటర్ మెట్టు కుమార్ ఆశ్రయించారు విషయం గ్రహించిన కార్పొరేటర్ స్థానిక నాయకులతో కలిసి పరిశ్రమ యజమాన్యంతో చర్చలు జరిపారు.విధి నిర్వహణలో ప్రమాదవశాత్తు మరణించిన కార్మికుడి కుటుంబానికి నష్ట పరిహారంగా 5లక్షల రూపాయలు మృతుడి కుమార్తె పేరు మీద డిపాజిట్ చేసి అలాగే అంత్యక్రియల నిమిత్తం 50వేల రూపాయల నగదును కుటుంబ సభ్యులకు అందజేసేలా యాజమాన్యం అంగీకరించింది కాగా తక్షణ సహాయంగా కార్పొరేటర్ మెట్టు కుమార్ తన వంతు ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందించారు.ఈ సందర్భంగా మెట్టుకుమార్ మాట్లాడుతూ నవరత్న ఎలాయ్ క్యాస్టింగ్ పరిశ్రమలో ప్రమాదవశాత్తు మరణించిన ఒరిస్సా రాష్ట్రానికి చెందిన వ్యక్తి కుటుంబ సభ్యులకు న్యాయం జరిగేలా యాజమాన్యంతో చర్చలు జరిపామని మృతుడి కుటుంబానికి నష్ట పరిహారం కింద 5లక్షల రూపాయలు, అంత్యక్రియలకు మరో 50వేల రూపాయలు అందించేలా యాజమాన్యం అంగీకరించిందని తెలిపారు. పటాన్చెరు నియోజకవర్గ పరిధిలో అత్యధిక పరిశ్రమలు ఉండడం వలన దేశంలోని అన్ని రాష్ట్రాల నుంచి కార్మికులు ఇక్కడికి బ్రతుకుదెరువు కోసం వస్తారని, ప్రజా ప్రతినిధులుగా వారిని మేము సొంత బిడ్డల్లా చూసుకుంటామని, తన పర బేధం లేకుండా వారిని అక్కున చేర్చుకుని అన్ని సమస్యల్లో వారికి తోడుగా ఉంటామని తెలియజేశారు.ఈ విషయం తెలియగానే



తనతో పాటు పరిశ్రమ యాజమాన్యంతో మాట్లాడి మృతుని కుటుంబానికి న్యాయం జరిగేలా సహకరించిన శ్రీధర్ చారి, సందీప్ షా,చంద్రశేఖర్, మచ్చేందర్లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం వర్ధంతి, నివాళులర్పించిన మండల వైస్ ప్రెసిడెంట్ సింగరాజు



పోలవరం (ప్రశ్న న్యూస్) భారత మైస్సైల్ మేన్, భారతరత్న మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం వర్ధంతి పోలవరంలోని ఏటిగట్టు సెంటర్ వద్ద శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వైస్ ప్రెసిడెంట్ ఎం, సింగరాజు అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అబ్దుల్ కలాం మన దేశానికి చేసిన సేవలు ఎప్పటికి మరువలేనివని, ఆయన సేవలను ప్రతిఒక్కరూ స్మరించుకోవాలన్నారు. అబ్దుల్ కలాం ను అందరు ఆదర్శంగా తీసుకుని దేశ ఔన్నత్యాన్ని చాటాలని పిలుపునిచ్చారు. ఆయన కన్న కలలను సాకారాం చేసే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు జల్లేపల్లి నరసింహారావు, సుధీర్, కడియ్య, షేక్ బషీర్ ఉన్నిసా, షేక్ కాజా, తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి మెదక్ జిల్లా హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ అధ్యక్షుడిగా మెట్టుశ్రీధర్



పటాన్ చెరు (ప్రశ్నన్యూస్) ఉమ్మడి మెదక్ జిల్లా హ్యూమన్ రైట్ కౌన్సిల్ అధ్యక్షుడిగా సంగారెడ్డి జిల్లా పటాన్చెరుకి చెందిన మెట్టు శ్రీధర్ ని నియమిస్తున్నట్టు ఆ సంస్థ ప్రకటించింది, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు సుభాషిణి, ప్రధాన కార్యదర్శి హోప్ విజయ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ మహేశ్వర్ రావులు నియామక పత్రాన్ని మెట్టు శ్రీధర్ కి అందించారు. ఈ సందర్భంగా మెట్టు శ్రీధర్ మాట్లాడుతూ ప్రజలకు మానవ హక్కుల పై అవగాహన కల్పించడంతో పాటు వాటి ఉల్లంఘన జరిగినపుడు బాధితులకు న్యాయం చేకూరేలా కృషి చేస్తానని మెట్టు శ్రీధర్ తెలిపారు.

# ప్రజాపాలనకు వస్తున్న ఆదరణ చూడలేక హరీష్ రావు మాటలు

## ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



యాదగిరిగుట్ట(ప్రశ్న న్యూస్) అసెంబ్లీ లో హరిష్ రావు బడ్జెట్ పై ప్రజలను తప్పుద్రోవ పట్టించే సమయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆ మాటలను తిప్పికొట్టారు.ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య అసెంబ్లీ లో మాట్లాడుతూ పది సంవత్సరాలు మీరు అధికారంలో ఉండి చేసిన వాగ్దానాలు మరిచిపోయి పరిపాలన చేసిన మీరు ప్రజాపాలన పై మంత్రుల పై హరీష్ రావు మాట్లాడటం సిగ్గు చేటుగా ఉందన్నారు. హరీష్ రావు మాట్లాడిన మాటలు వెనక్కి తీసుకోవలన్నారు. మీరు దళితుడిని సీఎం ని చేస్తా అని చెప్పి చేయలేదన్నారు, డబుల్ బెడ్రూం ఇల్లు ఇస్తాఅనిచెప్పి ఇవ్వలేదన్నారు. రుణమాఫీ చేస్తామని చేయలేదన్నారు, మూడు ఎకరాల భూమి అని చెప్పి ఇవ్వలేదన్నారు. కానీ ఈ ప్రజాపాలనలో ఆరు గ్యారెంటీ ల అమలు చేయడం చూసి జీర్ణించుకోలేక తెలంగాణ రాష్ట్ర మహిళల, ప్రజల నుండి వస్తున్న ఆదరణను చూసి హరీష్ రావు మండుతున్నారని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి కళ్ళల్లో కళ్ళు పెట్టి చూడలేని ప్రతిపక్ష నాయకుడు ఎక్కడ పడుకున్నాడని ప్రశ్నించారు.గ్రామంలో రెవెన్యూ వ్యవస్థను గత ప్రభుత్వం ఆగం చేశారన్నారు. విఆర్ ఓ,విఆర్ ఏ వ్యవస్థను పూర్తిగా ఆగం చేసారని మండిపడ్డారు, ధరణి పేరుతో అనేక సమస్యలు తీసుకొనివచ్చారని తెలిపారు. చీల్చి చెండాడుతా అన్న మాజీ సీఎం ప్రతిపక్ష నాయకుడు ఎక్కడ ఉన్నారని ప్రశ్నించారు.100సమస్యలతో ప్రజలు మా వద్దకు వస్తే అందులో సుమారు 90 సమస్యలు ధరణితో వచ్చిన సమస్యలెన్నారు. ప్రజాపాలన వచ్చిన తర్వాత రెవిన్యూ పరంగా ఉన్న సమస్యలను పరిష్కారం కోసం ఈ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు .రెవెన్యూ వ్యవస్థను ఆగం చేసిన మీరు ఈరోజు బడ్జెట్ గురించి మాట్లాడం ఏంటి అని ప్రశ్నించారు.

# రాష్ట్ర మంత్రులకు శుభాకాంక్షలు తెలిపిన బాలకృష్ణ నాయుడు వాసుదేవరావు లు



నెల్లూరు బ్యూరో ( ప్రశ్న న్యూస్) రాజధాని అమరావతిలోని సచివాలయంలో పలువురు రాష్ట్ర మంత్రులను వారి చాంబర్లో గూడూరు పట్టణ బిజెపి అధ్యక్షులు బాలకృష్ణ నాయుడు, ప్రముఖ పారిశ్రామికవేత్త వాసుదేవరావులు మర్యాదపూర్వకంగా కలిసి శాలవాలతో సత్కరించి పుష్పగుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. ముందుగా రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని ప్రసాద్, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, గనులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర లను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం విజయవాడలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జాతీయ అధికార ప్రతినిధి కొమ్మిరెడ్డి



పట్టాభిలను కూడా కలిసి శాలువాలు కప్పి సత్కరించారు. అనంతరం గూడూరు నియోజకవర్గంలోని వివిధ శాఖలలోని సమస్యలపై మంత్రులకు వివరించారు. సంబంధిత శాఖల అధికారులతో చర్చించి పరిష్కరించే విధంగా చూస్తామని హామీ ఇచ్చారు అన్నారు. ఇంకా వీరితోపాటు రాజంపేట పార్లమెంటు టిడిపి రైతు విభాగం అధ్యక్షులు పెరుగు కృష్ణ నాయుడు, బండారు శివప్రసాద్, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ తెలుగుదేశం మహిళా సీనియర్ నాయకురాలు కోనేరు దుర్గా చౌదరి తదితరులు ఉన్నారు.

# గంగపుత్రులకు మత్స్యశాఖ పథకాలపై శిక్షణ తరగతులు పెట్టాలి - రాజేష్ ఖన్నా



వరంగల్ (ప్రశ్న న్యూస్) వరంగల్ జిల్లా మత్స్య శాఖ అధికారిణిగా నాగమణి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా తెలంగాణ గంగపుత్ర సంఘం రాష్ట్ర కార్యదర్శి టుంగుటూరి రాజేష్ ఖన్నా గంగపుత్ర మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం పుష్పగుచ్ఛము అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ నేపథ్యంలో జిల్లా మత్స్య శాఖ తరుపున గంగపుత్రులకు మత్స్య శాఖ ఆధ్వర్యంలో సంప్రదాయ మత్స్యకారులకు శిక్షణ తరగతులు , అవగాహన శిబిరాలు నిర్వహించాలని తెలంగాణ గంగపుత్ర సంఘం రాష్ట్ర కార్యదర్శి టుంగుటూరి రాజేష్ ఖన్నా గంగపుత్ర కోరారు.గంగపుత్రులకు మత్స్య సంక్షేమ పథకాలపై అవగాహన కల్పిస్తూ గంగపుత్ర మహిళలకు ప్రత్యేకంగా మహిళలకు ఫిషరీస్ ఉమెన్ మార్కెటింగ్ సొసైటీలు ఏర్పాటు చేస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మత్స్యకారులకు అందిస్తున్న వివిధ సంక్షేమ పథకాలు సద్వినియోగం అయ్యేలా కృషి చేయాలని కోరారు.

# ఆదివాసీ దినోత్సవం రోజు సెలవు ఇవ్వండి

## సిఎం రేవంత్ రెడ్డికి మంత్రి సీతక్క,ఆదివాసీ ఎమ్మెల్యేల వినతి



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) ఆగస్టు 9న అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా ప్రభుత్వం తరపున ఆరోజు ప్రత్యేక సెలవు ప్రకటించాలని మంత్రి సీతక్క, ఆదివాసీ ఎమ్మెల్యేలు కోరం కనకయ్య, పాయం వెంకటేశ్వర్లు, తెల్లం వెంకట్ రావు, జారే ఆదినారాయణ సిఎం రేవంత్ రెడ్డిని కోరారు.

# ఏపీ సీఎం, డిప్యూటీ సీఎంలకు కృతజ్ఞతలు తెలియజేసిన

## గూడూరు ప్రింట్ మీడియా , ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికేయులు



నెల్లూరు బ్యూరో ( ప్రశ్న న్యూస్) అంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జర్నలిస్టులపై దాడులు, జర్నలిస్టులకు బెదిరింపు కాల్స్ రావడంపై రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు స్పందించారు. జర్నలిస్టులపై ఎవరైనా దాడులు చేసినా, బెదిరింపులకు పాల్పడిన కఠిన చర్యలు ఉంటాయని, అది పాలక పక్షమైన, ప్రతి పక్షమైన తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఇక నుంచి జర్నలిస్టులను ఎలాంటి ఇబ్బందులకు గురి చేసినా, వారిపై శిక్షలు కఠినతరం చేస్తామని, సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ లు జర్నలిస్టు సంఘాలకు హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా శనివారం గూడూరు ప్రింట్ మీడియా పాత్రికేయులు ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికేయులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా గూడూరు ప్రింట్ మీడియా పాత్రికేయులు మాట్లాడుతూ అన్నీ పాత్రికేయల అభ్యర్థనలను పరిగణలోకి తీసుకున్న ఎన్డీఏ కూటమి ప్రభుత్వం తరపున సీఎం నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జర్నలిస్టులపై దాడులు అరికట్టడానికి శిక్షలు కఠినతరం చేస్తామని, జర్నలిస్టులకు రక్షణ కల్పిస్తామని హామీ ఇచ్చినందుకు వారిద్దరికీ కృతజ్ఞతలు తెలిపారు. వర్కింగ్ జర్నలిస్టులపై దాడులు అరికట్టడానికి కఠిన చట్టాలు తీసుకువచ్చి రక్షణ కల్పించాలని, జర్నలిస్టుల సంక్షేమం, రక్షణ బాధ్యతలను ప్రభుత్వం తీసుకోవాలని వాజా తరపున విన్నపం చేస్తున్నామని తెలియజేశారు. జే ఏ సీ ప్రతినిధులు జీ.బాబు మోహన్ దాస్,మీజూరు మల్లిఖార్జున రావు,కే.సుబ్రహ్మణ్యం, నాని, :జె ఏ సి, కో కన్వీనర్.ఎన్ లక్ష్మణ్, ప్రింట్ మీడియా అధ్యక్షులు షేక్ జమాలుల్లా, ప్రధాన కార్యదర్శి ఉడుతా శరత్ కుమార్ యాదవ్, బాలకృష్ణ గౌడ్, సీనియర్ పాత్రికేయులు దానంసురేంద్ర,నిరంజన్, తదితరులు పాల్గొన్నారు.

# గూడూరు డివిజన్ జర్నలిస్ట్ సదస్సు ను జయప్రదం చేయండి

## నేడు గూడూరు లో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్ జేఏసీ ఆవిర్భావ సదస్సు

## న్యాయ నిపుణులతో కమిటీ

నెల్లూరు బ్యూరో (ప్రశ్న న్యూస్) గూడూరుడివిజన్ కేంద్రమైన గూడూరులో నేడు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధుల సదస్సు నిర్వహిస్తున్నట్లు జే ఏ సీ ప్రతినిధులు జీ.బాబు మోహన్ దాస్,మీజూరు మల్లిఖార్జున రావు,కే.సుబ్రహ్మణ్యం, నాని, :జె ఏ సి, కో కన్వీనర్.ఎన్. లక్ష్మణ్, లు తెలిపారు.శనివారం గూడూరు లో వారు మీడియా తో మాట్లాడుతూ ఇటీవల కాలంలో గూడూరు డివిజన్ లో జర్నలిస్ట్ లపై వేధింపులు ఎక్కువవుతున్నాయన్నారు.

రాజకీయ ఒత్తిడులతో జర్నలిస్ట్ లపై అక్రమ కేసులు, సోషల్ మీడియా లో నకిలీ విలేఖరుల ఆగడాలను ఎదుర్కొని స్వేచ్ఛ గా వృత్తి బాధ్యతలు నిర్వర్తించుకునేలా సహకారం అందించడమే లక్ష్యం గా జేఏసీ ఏర్పాటు కు శ్రీకారం చూడుతున్నట్లు తెలిపారు. అదే విధంగా జర్నలిస్ట్ లను ఇబ్బందులకు గురిచేసే వారిపై చట్ట పరమైన చర్యలు ఎప్పటికప్పుడు తీసుకునేలా ప్రముఖ న్యాయ నిపుణులతో లీగల్ సెల్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.

ఆదివారం ఉదయం 10గంటలకు గూడూరు జాతీయ రహదారి సమీపంలోని ఆషిక్ గ్రాండ్ లో నిర్వహించనున్న సదస్సు ను డివిజన్ లోని ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా కోరారు. ఈ కార్యక్రమంలో గూడూరు ప్రింట్ మీడియా అధ్యక్షులు షేక్ జమాలుల్లా, ప్రధాన కార్యదర్శి ఉడతా శరత్ కుమార్ యాదవ్, ఉపాధ్యక్షులు బాలకృష్ణ గౌడ్ ,దానంసురేంద్ర, నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

# ఓజిలి రెవెన్యూలో పేట్రేగుతున్న అవినీతి జలగలు

- పైసలు పడందే పనులు కావు - ముడుపులు అందజేస్తే .. చకచకా పనులు
- ప్రైవేట్ వ్యక్తులతో వసూళ్లు - తహసీల్ కార్యాలయానికి వెళ్లాలంటేనే జంకుతున్న సామాన్యులు
- దళారులు, పైరవీకారులను కలిశాకే పనులు - పనికో రేటు..లేదంటే రోజుల తరబడి కార్యాలయాల చుట్టూ తిరగాల్సిందే
- నిబంధనల ప్రకారం ప్రభుత్వానికి డబ్బులు చెల్లించినా.. చేతులు తడపనిదే పని కావడం లేదంటున్న బాధితులు
- లేకపోతే ఏదో రకంగా కొర్రీలు పెట్టి పని ఆపేస్తున్నారని ఆరోపణ
- వేలల్లో జీతాలు తీసుకునే ఉద్యోగులు ఇలా బరితెగించడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ప్రజలు







**ఓజిలి ( ప్రశ్న న్యూస్)** ఓజిలి మండల రెవెన్యూ కార్యాలయంలో అవినీతికి అడ్డూ, అదుపూ లేకుండా పేట్రేగిపోతోంది. రోజురోజుకూ ప్రజలను పీడించే అవినీతి జలగలు ఎక్కువవుతు న్నాయి. పైసలు చేతుల్లో పడందే పనులు ప్రారం భించమని బాహాటంగా చెప్పకనే చెబుతున్నారు.మండల రెవెన్యూ కార్యాలయానికి ఏచిన్న పని చేయాలన్నా వీఆర్వోలు ఉండాల్సిందే. ప్రజల అవ సరాలను బట్టి రేట్ ఫిక్స్ చేస్తుంటారనే విమర్శలు న్నాయి. ఓజిలి రెవెన్యూ ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతి రాజ్యమేలుతున్నది. ఓజిలి రెవెన్యూ శాఖలో అవినీతి మరీ మితిమీరిందని, అవినీతికి కేరాఫ్‌గా తహసీల్ కార్యాలయాలంమారాయని రైతులు ఆరోపిస్తున్నారు.ముడుపులు అందజేస్తే ఏదైనాసాధ్యం అన్నతరహాలో పనులుజరుగుతాయంటున్నారు. ఏపని కావాలన్నా పైరవీకారులు చెప్పాలి. పైసా లేనిది పని కాదు .చిన్నస్థాయి ఉద్యోగి నుంచి పెద్ద స్థాయి ఉద్యోగి వరకు అంతా వసూళ్లే.ప్రభుత్వ కార్యాలయాలు అవినీతిమయంగా మారాయి.

అధికారులు, ఉద్యోగులు ప్రతి పనికీ డబ్బులు డిమాండ్ చేస్తూ ప్రజలను జలగల్లా పీక్కుతింటున్నారు. దళారులు లేకుండా ఏకార్యాలయంలోనూ సామాన్యులకు చిన్న పని కూడా కావడం లేదు. ఉద్యోగులకు చేతులు తడిపితేనే పని అవుతుందన్నది బహిరంగ రహస్యం. లంచాలకు అలవాటుపడిన కొందరు అధికారులు


ప్రతి పనికి ఓ రేటును నిర్ణయించి ప్రజలను నానారకాలుగా పీడించి అక్రమ సంపాదనకు మొగ్గుచూపుతున్నారు. ఒకవైపు అవినీతి నిరోధక శాఖ అధికారులు ఈ లంచగొండుల భరతం పడుతూ కేసులు నమోదుచేస్తున్నా అవినీతి తగ్గుముఖం పట్టడం లేదు. గత ప్రభుత్వంలో కంటే ప్రస్తుత ప్రభుత్వంలోనే అవినీతి తారస్థాయికి చేరిందని జనం బహిరంగంగా చర్చించుకుంటున్నారు.రెవెన్యూ సేవలకు కొందరు అధికారులు చేతివాటం ప్రదర్శిస్తున్నారన్న ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. వీరి అవినీతి మరకల కారణంగా ప్రభుత్వం ఎంతో ఉదాత్త ఆశయంతో ప్రవేశపెట్టిన పలు పథకాలు, సదుపాయాలు లబ్ధిదారులకు చేరడంలో ఆపసోపాలు పడుతున్నాయి. జిల్లాలో సిజెఎఫ్ఎస్ భూములు కలిగిన లబ్ధిదారులకు అసైన్డ్ పట్టాలు ఇచ్చేందుకు ఉద్దేశించిన భూముల పంపిణీలో రెవెన్యూ అధికారులు, దళారులు పెద్దఎత్తున అవినీతికి పాల్పడుతున్నట్లు

లబ్ధిదారులు ఆరోపిస్తున్నారు. అసలైన లబ్ధిదారులకు అందజేసేందుకు ఉద్దేశించిన ఈ క్రమబద్ధీకరణ కోసం రెవెన్యూ సిబ్బంది, సర్వేయర్లు మధ్యవర్తులు, దళారులతో లోపాయికారీ ఒప్పందాలు కుదుర్చుకుని లబ్ధిదారుల నుంచి అధిక మొత్తంలో ముడుపులు స్వీకరిస్తున్నట్లు సమాచారం. ముడుపులు ఇచ్చిన ఫైళ్లకు మోక్షం కలిగిస్తూ అలా సమర్పించని వారికి అనేక కొర్రీలు వేసి మొండిచేయి చూపిస్తున్నారని బాధితులు వాపోతున్నారు. తమకు పట్టాదారు పాసు పుస్తకం వస్తే ఎంతో కొంత ఆర్థిక వెసులుబాటు, మెరుగైన జీవనం లభిస్తుందని లబ్ధిదారులు కార్యాలయాల వద్ద పడిగాపులు కాస్తున్నారు. జిల్లాలోని కొన్ని మండలాలు ప్రత్యేకించి ఈ అవినీతి, అక్రమాలకు అడ్డాగా మారాయనే విమర్శలు ఉన్నాయి. రెవెన్యూ అధికారులు, సిబ్బంది తమ తమ స్థాయిల్లో ప్రైవేటు వ్యక్తులను ఈ తరహా అవినీతి కార్యకలాపాల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసుకొని అక్రమాలకు తెరలేపుతుండటం విశేషం. అంతా ఆన్‌లైన్ ద్వారానే జరుగుతుందని, మీసేవ కేంద్రాల ద్వారా అంటూ పైకి చెప్తున్నా ప్రత్యక్షంగా కానీ, పరోక్షంగా కానీ సంబంధిత అధికారులు, వ్యక్తులను కలవకుంటే లబ్ధిదారులకు ఎటువంటి ప్రయోజనం ఉండటం లేదు. సిజెఎఫ్ఎస్ భూముల్లో సరైన సమాచారం పొందుపరచి లబ్ధిదారులకు చేరే పరిస్థితి కనిపించటం లేదు. ఇటీవల రీ సర్వేలో, ఫ్రీ హోల్డ్ రికార్డులను తారుమారు చేసినట్లు మండల ప్రజల ఆరోపిస్తున్నారు.

ఉన్నతాధికారులు స్పందించి అవినీతికి పాల్పడిన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలకు రైతులకు న్యాయం చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# ఆడపిల్లలకు అండగా వకీల్ సాబ్

- డిప్యూటీ సీఎం దృష్టికి వచ్చిన వెంకటగిరి సమస్య..
- ఆడపిల్లలు, మహిళలను బ్లాక్ మెయిల్ పై లేఖలో ఫిర్యాదు
- ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రియాక్షన్ సూపర్
- ఆకతాయిలకు డిప్యూటీ సీఎం చెక్
- తక్షణమే తిరుపతి జిల్లా ఎస్పీకి ఫోన్ కాల్
- ఆకతాయిపై దృష్టి సారించి.. కౌన్సిలింగ్ ఇవ్వాలని ఆదేశాలు
- పాలనలో మార్క్ చూపిస్తున్న పవన్ కళ్యాణ్
- డిప్యూటీ సీఎం స్పందన పట్ల ప్రజలు హర్షం



ఏరు దాటే దాకా ఓడ మల్లన్న..ఏరు దాటిన తర్వాత బోడి మల్లన్న..రాజకీయ నేతల తీరు ఇలాగే ఉంటుంది. ప్రచారం సమయంలో ఓట్ల కోసం అనేక మాటలు చెప్పే నేతలు..ఆ తర్వాత వాటిని మరిచిపోతుంటారు. అలాగే పరిష్కరిస్తామంటూ ప్రజల నుంచి అర్జీలు తీసుకునే నేతలు వాటిని ఏ మాత్రం చూస్తారనేదీ డౌటనుమానమే. కానీ ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆ విషయంలో తన రూటే సెపరేటు అని నిరూపించుకున్నారు. ఈక్రమంలో తిరుపతి జిల్లా వెంకటగిరి నుంచి ఓ సామాన్యుడి ద్వారా వచ్చిన ఓ సమస్య ఆయనను కదిలించింది. వెంటనే వకీల్ సాబ్ మూవీలో లాగా రంగంలోకి దిగారు. వెంటనే జిల్లా ఎస్పీకి ఫోన్ చేసి తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు.

**నెల్లూరు బ్యూరో ( ప్రశ్న న్యూస్)** వెంకటగిరిలోని ఎన్టీఆర్ కాలనీ, 6వ వార్డులో కొందరు యువకులు బైక్స్ మీద ప్రమాదకరంగా సంచరిస్తూ విద్యార్థినులు, యువతులు, మహిళలను వేధిస్తున్నారు. వృద్ధులను భయపెడుతున్నారు. ఈ విషయాన్ని అక్కడి మహిళలు, వృద్ధులు పవన్ కళ్యాణ్‌కు లేఖ ద్వారా తెలియజేశారు. యువతుల ఫోటోలు తీసి ఇంటర్నెట్‌లో పెట్టి బ్లాక్ మెయిల్ చేస్తున్నారని లేఖలో ఫిర్యాదుచేశారు. అలాగే మద్యం తాగి ఇళ్ల ముందు గొడవ చేస్తున్నారని వాపోయారు. ఈ లేఖతో పాటుగా యువకుల వివరాలు, బైక్ మీద తిరుగుతున్న ఫోటోలను, నంబర్ ప్లేట్ల వివరాలను సైతం పవన్ కళ్యాణ్‌కు పంపించారు. హెచ్చరిస్తే బెదిరింపులకు దిగుతున్నారని.. మహిళా ఎస్పైను సైతం వేధించారని పవన్ కళ్యాణ్‌కు ఫిర్యాదు చేశారు. మరోవైపు వెంకటగిరి వాసుల ఫిర్యాదుపై పవన్ కళ్యాణ్ వెంటనే స్పందించారు. తిరుపతి ఎస్పీ సుబ్బరాయుడుతో ఫోన్‌లో మాట్లాడారు. ఎన్టీఆర్ కాలనీ నుంచి వచ్చిన సమస్యను తక్షణమే పరిష్కరించాలని.. ఆడపిల్లలను, మహిళలను వేధించేవారిపై కఠినంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. పోలీసులు కూడా దీనిపై దృష్టి సారిస్తామని పవన్ కళ్యాణ్‌కు తెలియజేశారు.

### - ఓ సామాన్యుడి ఫిర్యాదుకు స్పందన

వెంకటగిరి పట్టణంలోని ఎన్టీఆర్ కాలనీ నుండి ఆకతాయుల, రౌడీమూకల ఆగడాలను భరించలేక విసుగెత్తిపోయి ఎన్టీఆర్ కాలనీలో నివాసం ఉంటున్న బుజ్జయ్య, ఎలక్ట్రీషియన్ ఫిర్యాదు రూపంలో తీసుకెళ్లారు. ఈ మేరకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వెనువెంటనే స్పందించి చరవాణి ద్వారా జిల్లా ఎస్పీకి ఆదేశాలు జారీ చేశారు. ఈ క్రమంలో ఆకతాయి, రౌడీ మూకలకు గట్టిగా కౌన్సిలింగ్ ఇవ్వాలంటూ జిల్లా ఎస్పీ తో మాట్లాడటం జరిగింది. ఈ నేపథ్యంలో ఫిర్యాదుదారు విజయ్ వెంకటగిరి సర్కిల్ ఇన్స్పెక్టర్ సంగమేశ్వర రావును కలిసి వినతి పత్రం అందజేయడం జరిగింది. వెనువెంటనే సీఐ ఎన్టీఆర్ కాలనీకి చేరుకుని ఆకతాయిలకు కౌన్సిలింగ్ ఇవ్వడంతో పాటు, స్థానికులతో మాట్లాడుతూ సమస్యలు ఏమైనా ఉంటే మా దృష్టికి తీసుకొస్తే పరిష్కారం చూపుతామని భరోసా కల్పించారు.

### - పట్టణంలోని పలు ఏరియాల్లో కొనసాగుతున్న తంతు

అసాంఘిక కార్యకలాపాలు, ధూమపానం, మద్యపానం డ్రగ్స్ వాడకం వంటి వాటిపై పోలీసులు అడపదడపా అవగాహన నిర్వహిస్తున్నప్పటికీ ప్రయోజనం లేకుండా పోయింది. పోలీసుల కళ్ళు కప్పి డ్రగ్స్, బంగాకు వంటి నిషేధిత పదార్థాలకు యువత అందుబాటులోకి రావడమే కాకుండా వాటికి బానిసలుగా మారిపోతున్నారు. ఈ నేపథ్యంలో పట్టణంలోని పలు ఏరియాలో పగలు కాలేజీకి వెళ్లే అమ్మాయిలను యూ టీజింగ్ చేయడం, రాత్రి గడిచిందంటే మద్యం సీసాలను చేతబట్టి విద్యుత్ దీపాలు లేని వీధులలో ఆటోలను నిలిపి వాటిలో కూర్చొని బహిరంగంగా మద్యం సేవించడం వంటి కార్యక్రమాలు కొనసాగుతూ ఉన్నాయి. పోలీసులకు ఫిర్యాదు వెళితే తప్ప పట్టణంలో ఆకతాయి మూకల ఆగడాలను అరికట్టడంలో స్పందన కరువైందని చెప్పుకోవచ్చు.

### - డిప్యూటీ సీఎం స్పందన పట్ల ప్రజల హర్షం

డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్పందించిన తీరు పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎక్కడున్నా ప్రజలకు అందుబాటులో ఉంటానని మాటను పవన్ కళ్యాణ్ నిలుపుకున్నారని ఈ సంఘటన ద్వారా నిరూపితమైందని ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

### - ఆడపిల్లలకు అండగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్

ఆడపిల్లల పట్ల అసభ్యంగా ప్రవర్తించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసు యంత్రాంగంపై వకీల్ సాబ్ హుకుం జారీ చేశారు ఆడపిల్లలను ఇబ్బందులకు గురి చేస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించకండి అంటూ పోలీసు వారికి డిప్యూటీ సీఎం ఆదేశాలు జారీ చేశారు. వినతుల నిర్వహణలో అర్జీల తీవ్రతను బట్టి అధికారులతోనే నేరుగా మాట్లాడి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేలా డిప్యూటీ సీఎం దృష్టి సాగిస్తున్నారు.

ప్రజాప్రశ్న



# యువతపైనే ఎక్కువగా ఫోకస్

రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రజలకు దగ్గరగా ఉండే అవకాశం ఉంటుందని, అందుకే మరింత చొరవ చూపించాలని వెల్లడించారు. ప్రస్తుతం భారత్ సరైన మార్గంలో వెళ్తోందని, కరోనా లాంటి సంక్షోభాన్ని కలిసికట్టుగా ఎదుర్కొన్నామని స్పష్టం చేశారు. దేశ ప్రజల్లో ఎంతో విశ్వాసం పెరిగిందని అన్నారు. వికసిత్ రాష్ట్రాలతోనే వికసిత్ భారత్ సాధ్యమని తేల్చి చెప్పారు. ప్రస్తుత కాలానికి అనుగుణంగా అన్ని అవకాశాలను అందిపుచ్చుకుంటూ భారత్ అభివృద్ధి దిశగా దూసుకుపోవాలని ప్రధాని మోదీ ఆకాంక్షించారు. అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షించాలని అన్నారు. భారత్‌ని అభివృద్ధి చెందిన దేశంగా మార్చేందుకు ఇదే సరైన సమయమని అభిప్రాయపడ్డారు.

### మమతా బెనర్జీ వాకౌట్ వివాదం..

నీతి ఆయోగ్ సమావేశం ఈ సారి రసాభాసగా మారింది. మమతా బెనర్జీ భేటీ జరుగుతుండగానే మధ్యలో బయటకు వచ్చేశారు. ప్రతిపక్షాలు ఈ సమావేశాన్ని బైకాట్ చేయగా ఆమె ఒక్కరే వెళ్లారు. అయితే మాట్లాడేందుకు తగిన సమయం ఇవ్వలేదన్న అసహనంతో బయటకు వచ్చేసినట్టు ఆమె స్పష్టం చేశారు.

అంతే కాదు. మాట్లాడుతుండగానే మైక్ ఆఫ్ చేశారని ఆరోపించారు. దీనిపై ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సహా నీతి ఆయోగ్ సీఈవో సుబ్రహ్మణ్యం క్లారిటీ ఇచ్చారు. ఆమెకి ఎంత సమయం ఇచ్చామో అంత సమయమూ ఆమె మాట్లాడారని, అంతకు మించి ఆమె సమయం తీసుకోవాలనుకున్నారని వెల్లడించారు. తప్పనిసరి పరిస్థితుల్లో మైక్ ఆఫ్ చేయాల్సి వచ్చిందని నిర్మలా సీతారామని స్పష్టం చేశారు. ఆల్ఫాబెటికల్ ఆర్డర్‌లో ఆయా రాష్ట్రాల ముఖ్యమంత్రులకు మాట్లాడే అవకాశమిచ్చామని, వెస్ట్ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీకి చివర్లో అవకాశం వచ్చిందని సీఈవో సుబ్రహ్మణ్యం వివరించారు. ప్రతి ముఖ్యమంత్రికీ 7 నిముషాలు మాత్రమే కేటాయించామని స్పష్టం చేశారు. ఆ సమయం తరవాత కూడా ఆమె మాట్లాడాలని ప్రయత్నిస్తేనే అడ్డుకోవాల్సి వచ్చిందని, అంతకు మించి అక్కడ జరిగిందేమీ లేదని తేల్చి చెప్పారు.

# ఏపీకి కొత్తగా ఇచ్చిందేమీ లేదు

తర్వాత మీడియాతో మాట్లాడారు. ఈ క్రమంలోనే చంద్రబాబు కీలక వ్యాఖ్యలు చేశారు. కేంద్ర ప్రభుత్వం ఏపీకి కొత్తగా ఇచ్చిందేమీ లేదని చంద్రబాబు నాయుడు అభిప్రాయపడ్డారు. దీనిపై కావాలని రాజకీయం చేయడం తగదని చంద్రబాబు అన్నారు. ఏపీకి జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టు, రాజధాని అమరావతి నాశనం అయ్యాయన్న చంద్రబాబు వైసీపీ పాలనలో రాష్ట్రం నుంచి పరిశ్రమలు పారిపోయాయని అన్నారు. రాష్ట్రాభివృద్ధిపై నమ్మకంతోనే ఏపీ ప్రజలు ఎన్డీఏ కూటమికి ఓట్లేసి గెలిపించారని చెప్పారు. ఇక ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన వలన ఏపీ నష్టపోయిందన్న చంద్రబాబు దీనికి కాంగ్రెస్ పార్టీ కూడా కారణమని ఆరోపించారు. పునర్నిర్మాణం కోసం కేంద్రాన్ని సహాయం అడుగుతున్నామని పాత బకాయిలనే చెల్లించాలని కోరుతున్నట్లు చెప్పారు. కేంద్రం కొత్తగా ఇచ్చిందేమీ లేదన్న ఏపీ సీఎం చంద్రబాబు అనవసరంగా రాజకీయం చేయొద్దని సూచించారు.

మరోవైపు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన నీతి ఆయోగ్ సమావేశంలో ఏపీకి రావాల్సిన నిధులు, కేటాయింపులపై చంద్రబాబు చర్చించారు. అనంతరం కేంద్ర జలశక్తిశాఖ మంత్రి సీఆర్ పాటిల్‌తో భేటీ అయిన చంద్రబాబు పోలవరం ప్రాజెక్టు గురించి ఆయనతో చర్చించారు. కొత్త డయాఫ్రమ్ వాల్ సహా ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించిన ప్రతిపాదనలకు ఆమోదం తెలపాలని కోరారు. అనంతరం మీడియాతో మాట్లాడిన చంద్రబాబు ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టంలో ఉన్నవే కేంద్రం ఇచ్చిందని అభిప్రాయపడ్డారు. పోలవరం జాతీయ ప్రాజెక్టుకు సహకారం, అమరావతి అభివృద్ధి , వెనుకబడిన జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ సహా అన్ని అంశాలు పునర్వ్యవస్థీకరణ చట్టంలోనే ఉన్నాయని చెప్పుకొచ్చారు. ఇక విభజన సమయంలో ఏపీకి ప్రత్యేక హోదా ఇస్తామని హామీ ఇచ్చారన్న చంద్రబాబు ఇవ్వకలేకపోవటంతోనే రాజధాని నిర్మాణానికి సహకారం అందిస్తామని చెప్పినట్లు గుర్తు చేశారు. రాష్ట్ర విభజన సమయంలో ఆంధ్ర, తెలంగాణకు తలసరి ఆదాయం 30 వేలు తేడా ఉందని అన్నారు. పునర్వ్యవస్థీకరణ చట్టంలో ఉన్నవే ఇచ్చారన్న చంద్రబాబు అందరూ అనుకుంటున్నట్లుగా ఏపీకి కొత్తగా ఇచ్చిందేమీ లేదని పాతవే ఇచ్చారని అన్నారు.

# దోకా లేకుండా ఉన్న తెలంగాణ ప్రజలను కాంగ్రెస్ ధోకా ఇచ్చింది

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ బడ్జెట్‌పై అసెంబ్లీలో హోరాహోరీ చర్చసాగింది. మాజీ మంత్రి హరీష్‌రావు అధికార పక్షంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఆరు గ్యారంటీలు అమలు చేసే ఉద్దేశం ప్రభుత్వానికి లేదన్నారు. అంకెల గారడీతో మభ్యపెట్టేందుకు మాత్రమే బడ్జెట్ ప్రవేశపెట్టారని విమర్శించారు. హరీష్‌రావు చేసిన ఆరోపణలకు అధికార పార్టీ నేతలు కౌంటర్ ఇచ్చారు. ఇలా వాడీవేడిగా సాగింది బడ్జెట్ డిస్కషన్. రాష్ట్రంలో దశదిశా లేని పాలన నడుస్తోందని ఆరోపించారు హరీష్‌రావు. భట్టి విక్రమార్క, తాను రోడ్లపైకి వెళ్లి ప్రజలను అడుగుదాని సవాల్ చేశారు. ఎవరి హయాంలో కరెంటు సరఫరా బాగుందో ప్రజలు చెబుతారని పేర్కొన్నారు. రాష్ట్రమంతటా ఎక్కడా విద్యుత్ సరఫరా సరిగా లేదని ఆరోపించారు. ప్రజాసమ్యలను పట్టించుకోకుండా బీఆర్ఎస్‌ను టార్గెట్ చేసుకొనే బడ్జెట్ ప్రసంగం సాగిందని విమర్శించారు. తమ పార్టీని తిట్టడం తప్ప ఎనిమిది నెలల్లో సాధించిందేంటని ప్రశ్నించారు హరీష్.

### ఆదాయం ఎక్కడిది?

7700 కోట్లు ఆదాయం వస్తుందని చెప్పారు కానీ ఎలా వస్తుందో చెప్పలేదని విమర్శించారు. తెలంగాణలో కాంగ్రెస్ పాలన వల్ల రియల్ ఎస్టేట్ వ్యాపారం పూర్తిగా పడిపోయిందని అన్నారు. రిజిస్ట్రేషన్లు పడిపోయాయని ఆదాయం పూర్తిగా తగ్గిపోయిందన్నారు. ఇలా ఆదాయం తగ్గిపోతుంటే ఆదాయాన్ని ఎలా సమకూరుస్తారో బడ్జెట్‌లో చెప్పలేదన్నారు.

### తాగిస్తూ ఆదాయం తెస్తారా

ఎక్సైజ్ శాక ఆదాయం 25వేల కోట్ల నుంచి 42 వేల కోట్లకు పెంచారని అంటే గల్లీకో బెల్ట్ షాపు పెడతారా అని నిలదీశారు. హరీష్ కామెంట్స్‌కు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి జూపల్లి కృష్ణారావు కౌంటర్ ఇచ్చారు. 2014లో పదివేల కోట్ల ఆదాయం ఉండే ఎక్సైజ్ శాఖ ఆదాయం 19వేల కోట్లకు పెరిగిందన్నారు. అదే గతేడాదికి 35వేల కోట్లకు పెరిగినట్టు లెక్కలు ఉన్నాయని గుర్తు చేశారు. సభను తప్పుదారి పట్టించే ప్రయత్నాల్లో హరీష్ ఉన్నారని ఆరోపించారు భట్టి విక్రమార్క. తాము ఎక్కడా గల్లీకో బెల్ట్‌షాప్ పెడతామని చెప్పలేదని అన్నారు. పదేళ్లుగా మభ్యపెట్టిన బీఆర్ఎస్ ఇప్పుడు ప్రతిపక్షంలో కూడా అలానే చేయాలని భావిస్తున్నారని ఆరోపించారు. ఎక్సైజ్ ఆదాయం ఎలా పెంచుతారో చెప్పాలన్నారు హరీష్. ప్రజలను మద్యానికి బానిసలుగా మారుస్తారా అని ప్రశ్నించారు. భూములు అమ్మి పదివేల కోట్లు, మరో 14వేల అడిషనల్ రెవెన్యూ మొబలైజేషన్ ద్వారా ఆదాయం అని చెప్పారని... ఆదాయ మార్గాలు చెప్పకుండా 24వేల కోట్ల సంగతేంటని ప్రశ్నించారు.

### రుణమాఫీలో కోతలు

రుణమాఫీ కోసం 31 వేలకోట్లు ఖర్చు చేస్తున్నామని రేవంత్ రెడ్డి చెబితే బడ్జెట్ 26 వేల కోట్లు మాత్రమే నిధులు కేటాయించారన్ని తెలిపారు హరీష్ ఐదు వేల కోట్లను కోసేశారన్నారు. రుణమాఫీ కోత విధించారని ఆరోపించారు. ఆరోగ్య శ్రీ పథకం నిధులు కేటాయింపు పెంచడం సంతోషంగా ఉన్నా, వైద్యశాక బడ్జెట్ కేటాయింపులు తగ్గిస్తే ఇది ఎలా సాధ్యమవుతుందని ప్రశ్నించారు.

### ధోకా.. ధోకా.. ధోకా...

డోకా లేకుండా ఉన్న తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం ధోకా ఇచ్చిందన్నారు హరీష్ రావు. 8 నెలల్లో ఎన్ని ధోకాలు ఇచ్చారో అని పెద్ద లిస్ట్ చదివారు. ప్రతి మహిళలకు నెలకు 2500 ధోకా.. రైతు భరోసా కింద రైతన్నకు ధోగా, కౌలు రైతుకు 15 వేలు -ధోకా, డిసెంబర్ 9 న రైతులందరికీ 2 లక్షల రుణమాఫీ - ధోకా, అన్ని పంటలకు మద్దతు ధరపై 500 బోనస్ -ధోకా, విద్యార్థులకు 5 లక్షల విద్యా భరోసా కార్డు -ధోకా, మొదటి ఏడాదిలోనే 2 లక్షల ఉద్యోగాల భర్తీ -ధోకా, 25 వేల పోస్టులలో మెగా డిఎస్సీ - ధోకా, వంద రోజుల్లో 2 లక్షల ఉద్యోగాలు అన్నరు -ధోకా, నిరుద్యోగ భృతి -ధోకా ఇచ్చారన్నారు. ధోకా, ధోకా,ధోకా కాంగ్రెస్ అంటేనే ఓ పెద్ద ధోకా పార్టీ అని ఆరోపించారు.

### మమ్మల్ని చూపండి

అసెంబ్లీలో తాము మాట్లాడుతుంటే కెమెరాలు తమవైపు చూపించడం లేదని హరీష్ రావు స్పీకర్‌రు ఫిర్యాదు చేశారు. పార్లమెంట్‌లో అలా చూపించడం లేదని లోక్‌సభలో రాహుల్ పోరాడుతున్నారని.. ఆయన్ని అనుసరించే నేతలు ఇక్కడ కూడా ప్రతిపక్షాలను టీవీల్లో చూపించాలని సూచించారు. దీనికి మంత్రి శ్రీధర్ బాబు స్పందించి రాహుల్ గాంధీ కంటే పది రెట్లు ఎక్కువ ప్రతిపక్షాలను చూపిస్తున్నాం అన్నారు. రాహుల్ గాంధీ బాటలో మేం నడుస్తున్నామని పేర్కొన్నారు. స్పీకర్ కూడా హరీష్‌రావు కామెంట్స్‌ను ఖండించారు.

# మా గ్యారెంటీల సంగతి సరే, పదేళ్లలో మీరేం చేశారు

సమపాళ్లలో ప్రాధాన్యం ఇచ్చింది. అయితే రేవంత్ రెడ్డి సర్కార్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై సభలో వాడీ వేడిగా చర్చ నడిచింది. ఈ చర్చ అనంతరం డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క మాట్లాడారు. తెలంగాణలో రాబోయే 20 ఏండ్లు కాంగ్రెస్ పార్టీనే అధికారంలో ఉంటుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ధీమా వ్యక్తం చేశారు. ఏదో ఐదేళ్లు అలా ఇలా గడిపేయడానికి తాము అధికారంలోకి రాలేదని తమ ప్రభుత్వానికి స్పష్టమైన విజన్ ఉందని స్పష్టం చేశారు. ఎన్నికల్లో హామీ ఇచ్చినట్లుగా రైతు కూలీలకు 12 వేల ఆర్థిక సాయం ఈ ఏడాది నుంచే ఇస్తామని భట్టి స్పష్టం చేశారు. త్వరలోనే స్పష్టమైన విద్యుత్ పాలసీ తీసుకురాబోతున్నామని 2035 వరకు విద్యుత్ ప్రణాళికను సిద్ధం చేశామని భట్టి విక్రమార్క వివరించారు.దేశం గర్వించేలా తెలంగాణలో ఇంటిగ్రేటేడ్ పాఠశాలలను తీసుకొస్తామని 20 నుంచి 25 ఎకరాల ప్రాంగణంలో విశాలంగా ఇంటిగ్రేటెడ్ గురుకులాల నిర్మించనున్నట్టు భట్టి విక్రమార్క తెలిపారు. ప్రపంచంతో పోటీ పడేలా తెలంగాణ విద్యార్థులు తయారవ్వాలని భట్టి ఆకాంక్షించారు. తెలంగాణ నూతన విద్యా విధానం దేశానికి ఆదర్శం కాబోతుందని తెలిపారు. తమ గ్యారెంటీల సంగతి సరే పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ సర్కార్ రాష్ట్రానికి ఏం చేసిందని భట్టి విక్రమార్క ప్రశ్నించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించామని ఆరోగ్య శ్రీ పరిధిని రూ.10 లక్షలకు పెంచామని భట్టి విక్రమార్క గుర్తు చేశారు. గ్యారెంటీల అమలు కోసం ప్రతిక్షణం పరితపిస్తున్నామని వివరించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఒక్క రివ్యూ కూడా జరగలేదని తమ పాలనలో వరుస సమీక్షలతో పాలన పరుగులు పెడుతోందని భట్టి వివరించారు. మార్చి 1 నుంచే 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పథకం అమలవుతుందని 4.5 లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి నిర్ణయం తీసుకున్నామని భట్టి విక్రమార్క వెల్లడించారు.

## మా గ్యారెంటీల సంగతి సరే, పదేళ్లలో మీరేం చేశారు

మోయలేని భారం పడుబోతోందని అన్నారు. ఈ అంశంపై అసెంబ్లీలో చర్చ జరగాల్సిందేనని డిమాండ్ చేశారు. అసెంబ్లీలో రాష్ట్ర బడ్జెట్, కాంగ్రెస్ 6 గ్యారంటీలు కలిపి గాడిద గుడ్డు.. 64 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, 8 మంది ఎంపీలు = గాడిద గుడ్డే అంటూ ఎద్దేవా చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారెంటీలు అమలు చేయలేక కేంద్రాన్ని బద్నాం చేసే కుట్ర పన్నుతున్నారని నీతి ఆయోగ్ సమావేశానికి సీఎం రేవంత్ రెడ్డి డుమ్మా కొట్టడం దుర్మార్గమని మండిపడ్డారు.

### కేసీఆర్ బాటలోనే సీఎం

రేవంత్ రెడ్డి ప్రభుత్వం కేసీఆర్ బాటలోనే నడుస్తున్నట్లుగా ఉందని బండి సంజయ్ ధ్వజమెత్తారు. 'తెలంగాణకు సీఎం తీరుతో పెద్ద నష్టం. భారత్‌ను నెంబర్ వన్‌గా తీర్చిదిద్దడం, కేంద్ర రాష్ట్ర సంబంధాల బలోపేతమే నీతి ఆయోగ్ సమావేశ ముఖ్య లక్ష్యం. పచ్చి అబద్దాలతో కేంద్రాన్ని బద్నాం చేస్తూ అసెంబ్లీ తీర్మానం చేసిన సీఎంకు ముఖం లేకనే నీతి ఆయోగ్ సమావేశానికి డుమ్మా కొట్టారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందే కాళేశ్వరంలో అక్రమాలు జరిగాయని, పిల్లర్లు దెబ్బతిన్నాయని కేంద్ర కమిటీ స్పష్టం చేసింది కదా?. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల నేతలు అవకాశవాదులు.' అంటూ తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు.

### కాంగ్రెస్‌లో బీఆర్ఎస్ విలీనం

అవకాశం వస్తే కాంగ్రెస్ పార్టీలో బీఆర్ఎస్‌లో విలీనం కావడం ఖాయమని బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. 'అసెంబ్లీలో రెండు పార్టీలు కలిసే బీజేపీకి వ్యతిరేకంగా తీర్మానం చేసింది నిజం కాదా?. లోలోపల కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల నేతలు ఆలింగనం చేసుకుంటున్నారు బయటకొచ్చి తిట్టుకుంటున్నారు. బీఆర్ఎస్ నేతల వార్నింగులను జనం అసలు పట్టించుకోవడమే లేదు. కాళేశ్వరంపై రెండు పార్టీలు కలిసి డ్రామాలాడుతున్నాయి. అసెంబ్లీలో బీజేపీ ఎమ్మెల్యేలు హీరోల్లా కొట్లాడుతుంటే తట్టుకోలేక కాంగ్రెస్, బీఆర్ఎస్ కుమ్మక్కైనయ్. మూసీ రివర్ ఫ్రంట్ నిధులడిగిన రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌లో ఎందుకు భారీగా నిధులు కేటాయించలేదో సమాధానం చెప్పలేదు?. కాళేశ్వరం ఆలయ సంప్రదాయాలు పాటించకుండా బీఆర్ఎస్ నేతలు గర్భగుడిలోకి వెళ్లడం దుర్మార్గం. కేటీఆర్ నాస్తికుడు, హిందూ సనాతన ధర్మాన్ని అవమానించేలా వ్యవహరిస్తున్నారు. దేవుడిని అవమానించడం తప్ప బీఆర్ఎస్ నేతలు సాధించిందేమిటి? బీఆర్ఎస్ నేతలు తక్షణమే తెలంగాణ ప్రజలకు, భక్తులకు క్షమాపణ చెప్పాల్సిందే.' అంటూ బండి సంజయ్ విమర్శించారు. తెలంగాణ అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని గత పదేళ్లలో కేంద్రం రాష్ట్రానికి రూ.10 లక్షల కోట్లు కేటాయించినట్లు బండి సంజయ్ చెప్పారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు రెండూ కేంద్రంపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నాయని మండిపడ్డారు.

# హైదరాబాద్‌ను వణికిస్తోన్న నొరో వైరస్

అత్యంత వేగంగా వ్యాపించే నొరో వైరస్ ఇప్పుడు హైదరాబాద్‌లోకి ఎంట్రీ ఇవ్వటమే కాకుండా వేగంగా వ్యాపిస్తోంది. ఈ వైరస్ కారణంగా కేవలం పాతబస్తీ ప్రాంతంలోనే రోజుకు 100 నుంచి 120 కేసులు నమోదవుతున్నట్టు గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ వెల్లడించింది. ఈ నొరో వైరస్ విషయంలో ప్రజలను జీహెచ్ఎంసీ అప్రమత్తం చేసింది. నొరో వైరస్‌తో జాగ్రత్తగా ఉండాలంటూ ట్విట్టర్ వేదికగా జీహెచ్ఎంసీ పలు సూచనలు చేసింది. అసలే వార్షాకాలం కావటం ఎడతెరపి లేకుండా కురిసే వర్షాలతో పరిసరాలన్ని దుర్గంధంగా మారటంతో రకరకాల వ్యాధులు ప్రబలుతున్నాయి. ఈ క్రమంలోనే పలు కొత్త వైరస్‌లు పుట్టుకొస్తుండగా ఇప్పుడు ఈ నొరో వైరస్ అందరినీ భయపెడుతోంది. నొరో వైరస్ సోకడానికి కలుషిత నీరే ప్రధాన కారణంగా చెప్తున్నారు. కలుషిత నీటితో పాటు నాణ్యతలేని ఆహారం కూడా ఈ వ్యాధికి కారకంగా వైద్యులు చెప్తున్నారు. ఈ వైరస్ సోకినవారికి చలి జ్వరం, వాంతులు, విరేచనాలు, నీరసం, కడుపు నొప్పి, డీహైడ్రేషన్ లక్షణాలు ఉంటాయని జీహెచ్ఎంసీ చెప్తోంది. ఇదొక రకమైన అంటువ్యాధి కావటంతో ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని జీహెచ్ఎంసీ అధికారులు సూచిస్తున్నారు.

### జీహెచ్ఎంసీ సూచనలు

ప్రజలంతా చేతులను సబ్బుతో శుభ్రంగా కడుక్కోవాలని.. కాచి చల్లార్చి వడపోసిన నీటిని తాగాలని జీహెచ్ఎంసీ సూచించింది. ఇంటిని పరిసరాలను క్రిమిసంహారక మందులతో శుభ్రం చేసుకోవాలని సూచించింది. కాగా ప్రస్తుతం ఈ నొరో వైరస్ కేసులు హైదరాబాద్‌లోని యాకత్ పురా, మలక్ పేట్, డబీర్ పురా, పురానీ హవేలీ, మొఘల్ పురాతో పాటు పలు ప్రాంతాల్లో ఎక్కువగా నమోదు అవుతున్నట్టు తెలుస్తోంది ఈ వైరస్ బారిన పడిన వారు ఇన్ఫెక్షన్‌తో ఆసుపత్రుల్లో చికిత్స తీసుకుంటున్నారు. గత వారం రోజుల వ్యవధిలో పాతబస్తీ ప్రాంతంలోనే వందల సంఖ్యలో నొరో వైరస్ కేసులు నమోదైనట్టు తెలుస్తోంది. ఇది అంటువ్యాధి కావటంతో ఒకరి నుంచి మరొకరికి వేగంగా వ్యాపిస్తున్నట్టు సమాచారం. నొరో వైరస్‌ను వింటర్ వామిటింగ్ బగ్ అని కూడా పిలుస్తారు. వానాకాలంలోనే ఈ వైరస్ సోకుతుందని వైద్యులు చెప్తున్నారు. ప్రధానంగా అపరిశుభ్రత వల్లే ఈ వైరస్ వ్యాప్తి చెందుతుందని వైద్యులు హెచ్చరిస్తున్నారు.

### నొరో వైరస్ సోకిన వారిలో కనిపించే లక్షణాలు..

నొరో వైరస్ సోకిన వారికి వాంతులు, విరేచనాలతో పాటు శరీరం డీహైడ్రేషన్ అవుతుంటుంది. వైరస్ సోకిన వ్యక్తిలో 48 గంటల్లోనే వ్యాధి లక్షణాలు కనిపిస్తాయి. ముఖ్యంగా ఈ వైరస్ వల్ల.. మధ్య వయస్కులు, వృద్ధులు, గర్భిణులు, కౌమారదశలో ఉన్న బాలికల్లో తీవ్రమైన కిడ్నీ ఇన్ఫెక్షన్స్‌ను కలిగిస్తోందని వైద్యులు చెప్తున్నారు. శరీరం వేగంగా డీహైడ్రేషన్ అవ్వడంతో మూత్రపిండాలు దెబ్బతినే ప్రమాదం ఉంది. మధుమేహ వ్యాధిగ్రస్తులు ఎక్కువుగా ఈ వైరస్ బారినపడే అవకాశాలున్నాయి. ఇది ఒక అంటువ్యాధి కావటంతో ఒకరి నుంచి మరొకరికి సులువుగా వ్యాపించే అవకాశం ఉంది. వైరస్ సోకిన వ్యక్తులతో సన్నిహితంగా ఉన్నవారికి లేదా కలుషితమైన పరిసరాల్లో ఉన్న వారికి ఈ వైరస్ సులభంగా వ్యాపిస్తుంది. అయితే.. ఈ వైరస్ సోకిన వారిలో చాలా మంది రెండు, మూడు రోజుల్లోనే కోలుకుంటారని వైద్యులు చెప్తున్నారు. నొరో వైరస్ కోసం ప్రస్తుతానికి ఎలాంటి టీకా అందుబాటులో లేదు. వైద్యులు సూచించిన మాత్రలు వాడటంతో పాటు తగు జాగ్రత్తలు తీసుకోవటం ద్వారా రెండు నుంచి మూడు రోజుల్లో వైరస్ నుంచి కోలుకోవచ్చు.

### నొరో వైరస్ సోకకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు

అయితే నొరో వైరస్ సోకకుండా పలు జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. ఇది అంటువ్యాధి కావటంతో చేతులను తరుచుగా శుభ్రంగా కడుక్కోవాలని సూచిస్తున్నారు. వేడి నీళ్లను తాగటం మంచిది. ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి. వేడి వేడి ఆహారాన్ని, శుభ్రమైన ఆహార పదర్థాలను తీసుకోవాలి. వైరస్ సోకిన వ్యక్తి ఉపయోగించిన దుస్తులను వేడి నీటితో శుభ్రం చేయాలి. వైరస్ సోకిన వ్యక్తికి తగ్గేవరకు దూరంగా ఉండాలి.

# ఒవైసీకి రేవంత్ ఆఫర్

అక్బరుద్దీన్ ఒవైసీ తన పార్టీలో తాను సంతోషంగానే ఉన్నానని తెలిపారు. కొండగల్ నుంచి పోటీ చేసే ఆసక్తి లేదని స్పష్టం చేశారు. పాతబస్తీలో కాంగ్రెస్ పార్టీకి ఎందుకు తక్కువ ఓట్లు వచ్చాయో దానిపై దృష్టి పెట్టాలని సూచించారు. పార్లమెంట్ ఎన్నికల్లో 12 నుంచి 15 సీట్లు కాంగ్రెస్ పార్టీకి వస్తాయని ఆశించానని కానీ 8కే పరిమితం అయ్యారని అందుకు కారణాలేంటో బేరీజు వేసుకోవాలని రేవంత్ రెడ్డికి సూచించారు. రేవంత్ రెడ్డి తనకు నిజమైన మిత్రుడంటూ చెప్పుకొచ్చారు అక్బరుద్దీన్ ఒవైసీ. రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు కాంగ్రెస్ పార్టీతో పాటు ఇతర రాజకీయ పార్టీల్లోనూ భారీగా చర్చ జరుగుతోంది.

# పవన్ కళ్యాణ్ రూటే సెపరేటు

పనిలో ఉన్నారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటిసరఫరా, పర్యావరణం, అటవీ శాఖలపై వచ్చిన అర్జీలతోపాటు సమస్యలు, ఇబ్బందులను ఏకరవు పెడుతూ ప్రజల నుంచి అనేక వినతులు వచ్చాయి.వీటి అన్నింటినీ ఓపికగా చదువుతూ వాటిని పరిష్కరించే ప్రయత్నంలో పవన్ కళ్యాణ్ ఉన్నారు. పరిష్కారం కోసం సంబంధిత శాఖల అధికారులకు పంపించడంతో పాటు, సమస్య తీవ్రతను అనుసరించి తానే స్వయంగా అధికారులతో మాట్లాడుతున్నారు. ఈ క్రమంలోనే తిరుపతి జిల్లా వెంకటగిరి నుంచి వచ్చిన ఓ సమస్య పవన్ కళ్యాణ్‌ను కదిలించింది. వెంటనే సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. వెంకటగిరిలోని ఎన్టీఆర్ కాలనీ, 6వ వార్డులో కొందరు యువకులు బైక్స్ మీద ప్రమాదకరంగా సంచరిస్తూ విద్యార్థినులు, యువతులు, మహిళలను వేధిస్తున్నారు. వృద్ధులను భయపెడుతున్నారు. ఈ విషయాన్ని అక్కడి మహిళలు, వృద్ధులు పవన్ కళ్యాణ్‌కు లేఖ ద్వారా తెలియజేశారు. యువతుల ఫోటోలు తీసి ఇంటర్నెట్‌లో పెట్టి బ్లాక్ మెయిల్ చేస్తున్నారని లేఖలో ఫిర్యాదుచేశారు. అలాగే మద్యం తాగి ఇళ్ల ముందు గొడవ చేస్తున్నారని వాపోయారు.ఈ లేఖతో పాటుగా యువకుల వివరాలు, బైక్ మీద తిరుగుతున్న ఫోటోలను, నంబర్ ప్లేట్ల వివరాలను సైతం పవన్ కళ్యాణ్‌కు పంపించారు. హెచ్చరిస్తే బెదిరింపులకు దిగుతున్నారని మహిళా ఎస్సైను సైతం వేధించారని పవన్ కళ్యాణ్‌కు ఫిర్యాదు చేశారు. మరోవైపు వెంకటగిరి వాసుల ఫిర్యాదుపై పవన్ కళ్యాణ్ వెంటనే స్పందించారు. తిరుపతి ఎస్పీ సుబ్బరాయుడుతో ఫోన్‌లో మాట్లాడారు. ఎన్టీఆర్ కాలనీ నుంచి వచ్చిన సమస్యను తక్షణమే పరిష్కరించాలని ఆడపిల్లలను, మహిళలను వేధించేవారిపై కఠినంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. పోలీసులు కూడా దీనిపై దృష్టి సారిస్తామని పవన్ కళ్యాణ్‌కు తెలియజేశారు.

# గోదావరికి వరద ఉద్ధృతి

ఉద్ధృతితో భద్రాచలం పరిసర ప్రాంతాలకు రవాణా స్తంభించింది. దుమ్ముగూడెం వెళ్లే రహదారిలో ప్రధాన రహదారులు నీట మునిగి రాకపోకలు బంద్ అయ్యాయి. స్థానిక ఏఎంసీ కాలనీ చుట్టుపక్కల బ్యాక్ వాటర్ చేరుకోవడంతో బాధితులను పునరావాస కేంద్రాలకు తరలించారు. కాగా, వరద ఉద్ధృతి మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు.

### అధికార యంత్రాంగం అప్రమత్తం

గోదావరిలో వరద ప్రవాహం పెరుగుతుండడంతో అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. క్షేత్రస్థాయిలో సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ జితేష్ ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం వాటిల్లకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తూ.. లోతట్టు గ్రామాల ప్రజలను అలర్ట్ చేయాలని సూచించారు. అటు, దుమ్ముగూడెం, పర్ణశాల వద్ద గోదారి నీటిమట్టం 25 అడుగులు దాటింది. సున్నంబట్టి రోడ్డుపైకి గోదావరి నీరు చేరడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

### సుంకేశులకు భారీగా వరద

జోగులాంబ గద్వాల జిల్లాలోని రాజోలి శివారులోని సుంకేశుల జలాశయానికి వరద పోటెత్తింది. ఎగువ నుంచి 82,300 క్యూసెక్కుల వరద వస్తుండగా.. 20 గేట్లు ఎత్తిన అధికారులు నీటిని విడుదల చేశారు. దీంతో 75,220 క్యూసెక్కుల నీరు శ్రీశైలానికి తరలివెళ్తోంది. సుంకేశుల పూర్తి స్థాయి నీటి నిల్వ 1.235 టీఎంసీలు కాగా ప్రస్తుతం 0.507 టీఎంసీలుగా ఉంది. అటు, ములుగు జిల్లా వాజేడు మండలం పేరూరు వద్ద గోదావరికి నీటిమట్టం పెరిగింది. ఈ క్రమంలో వెంకటాపురం నుంచి భద్రాచలం వెళ్లే మార్గంలో భోదాపురం, కుక్కతోగు, బల్లకట్టు వాగులు ఉద్ధృతంగా ప్రవహిస్తుండడంతో రహదారిపైకి నీరు చేరి రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. మరోవైపు, తెలంగాణ నయాగరాగా పేరుగాంచిన బొగత జలపాతానికి సైతం వరద పోటెత్తింది. వెంకటాపురం మండలంలో పాలెంవాగు జలాశయం నాలుగు గేట్లు ఎత్తేసి నీటిని దిగువకు వదులుతున్నారు. దీంతో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. భారీ వర్షాలతో వాగులు, వంకలు ఉద్ధృతంగా ప్రవహిస్తోన్న వేళ చేపల వేటకు ఎవరూ వెళ్లొద్దని అధికారులు హెచ్చరిస్తున్నారు.

### ధవళేశ్వరం వద్ద..

ఎగువ ప్రాంతాల నుంచి భారీ స్థాయిలో వరద నీరు రాజమహేంద్రవరం వైపుగా ప్రవహిస్తోంది. ప్రస్తుతం ధవళేశ్వరం కాటన్ బ్యారేజీ వద్ద 13.75 అడుగుల నీటిమట్టం కొనసాగుతుండడంతో అధికారులు రెండో ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. సముద్రంలోకి 12.72 లక్షల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. అటు, కోనసీమలోని గౌతమి, వశిష్ట, వైనతేయ నదీ పాయలు ఉద్ధృతంగా ప్రవహిస్తున్నాయి. లంక గ్రామాల్లో వరద నీరు చుట్టుముట్టడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ధవళేశ్వరం నుంచి వరద నీరు సముద్రంలోకి వదులుతుండడంతో యానాంలో ప్రవహించే గౌతమీ గోదావరి బాలయోగి వారధి వద్ద వరద ఉద్ధృతంగా ప్రవహిస్తోంది. రాజీవ్ బీచ్ పరీవాహక ప్రాంతంలో మత్స్యకారులు అప్రమత్తమయ్యారు. వారి మెకనైజ్డ్ బోట్లు, నావలు, వలలు కొట్టుకుపోకుండా జాగ్రత్తలు చేపట్టారు.

# మీకెందుకు సంఘీభావం ప్రకటించాలి.?

బీజేపీతో అక్రమ సంబంధం పెట్టుకుని, విభజన హక్కులను, ప్రత్యేక హోదాను బీజేపీకి తాకట్టు పెట్టి ఆఖరుకి మణిపూర్ ఘటనపై నోరెత్తని మీకు ఉన్నట్లుండి అక్కడి పరిస్థితులు గుర్తుకు రావడం విడ్డూరం. క్రిష్టియన్ అయి ఉండి క్రైస్తవులను ఊచకోత గురి చేసినా నోరు మెదపకుండా విపక్షాలు పెట్టిన అవిశ్వాస తీర్మానంలో బీజేపీకే మద్దతు ఇచ్చారు కదా? వైఎస్సార్ వ్యతిరేకించిన మతతత్వ బీజేపీకే జై కొట్టారు కదా? మణిపూర్ ఘటనపై కాంగ్రెస్ దేశవ్యాప్త ఉద్యమం చేస్తుంటే మీ నుంచి వచ్చిందా సంఘీభావం?. మీ నిరసనలో నిజం లేదని, స్వలాభం తప్పా రాష్ట్రానికి ప్రయోజనం శూన్యమని తెలిసే కాంగ్రెస్ పార్టీ దూరంగా ఉంది. సిద్ధం అన్న వాళ్లకు 11మంది బలం సరిపోలేదా ఇప్పుడు కలిసి పోరాడుదాం అంటున్నారు?' అని ట్వీట్ చేశారు. వైఎస్ జగన్ శుక్రవారం ప్రెస్‌మీట్‌లో కాంగ్రెస్ పార్టీ ఢిల్లీలో వైఎస్సార్‌సీపీ చేపట్టిన ధర్నాకు మద్దతు ఇవ్వకపోవడంపై స్పందించారు. ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్న హింసను తెలుసుకోవాలనే విపక్ష పార్టీలను ఆహ్వానించామన్నారు జగన్. అయితే ఇందులో కొన్ని పార్టీల నుంచి నేతలు వచ్చి మద్దతు తెలిపారని.. అందులో కాంగ్రెస్ పార్టీ ఎందుకు రాలేదో వారినే అడగాలి అన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ద్వారా కాంగ్రెస్ పార్టీపై ఒత్తిడి తెచ్చి తమ ధర్నాకు రాకుండా అడ్డుకున్నారని వ్యాఖ్యానించారు. తమకు వ్యతిరేకంగా ఉన్న రాష్ట్రాల్లో గొడవలే ప్రశ్నిస్తారా అన్నారు. ఈ వ్యాఖ్యలపై స్పందించిన షర్మిల వైఎస్ జగన్‌కు కౌంటరిచ్చారు.

# ప్రకృతి సేద్యంతో ప్రజారోగ్యం




**ఓజిలి ( ప్రశ్న న్యూస్)** సాగులో రసాయనాలు తగ్గించి ప్రకృతి సాగు పద్ధతులతో పండించిన ఆహారం ప్రజలను ఆరోగ్యంగా ఉంచుతుందని జిల్లా వ్యవసాయ వనరుల కేంద్రం ఏడీఏ భాస్కరయ్య తెలిపారు. ఓజిలి మండలం, అత్తివరం గ్రామంలో ప్రకృతి వ్యవసాయం నేల, ప్రజల ఆరోగ్యంపై ఆయన రైతులకు శిక్షణ ఇచ్చారు. సాగులో రసాయన ఎరువులు, గుళికల మందులు, కలుపు మందులు వాడకం వలన భూములు జీవం కోల్పోతున్నాయని తెలిపారు. దీనివలన మునుముందు ఈ భూములు సాగుకు పనికి రాకుండా పోతాయన్నారు. ఇలాంటి భూముల నుండి పండించిన ఆహారం తినడం వలన ప్రజలలో దీర్ఘకాల వ్యాధులు అధికమవుతున్నాయని వివరించారు. స్థానికంగా దొరికే సేంద్రీయ వనరులతో జీవామృతం, కషాయాలు ఉపయోగించి ఆరోగ్యకరమైన ఆహారం ఉత్పత్తి చేసుకోవడంతో నేలలు, ప్రజలు, పరిసరాలు ఆరోగ్యంగా ఉంటాయని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రకృతి వ్యవసాయ మాస్టర్ ట్రైనర్ మల్లికార్జున, పంటల సాగులో వివిధ దశలలో చేపట్టవలసిన ప్రకృతి సాగు పద్ధతులను రైతులకు వివరించారు. మండల వ్యవసాయ అధికారి విజయలక్ష్మి నేల ఆరోగ్యాన్ని కాపాడేందుకు, రాయితీపై పచ్చిరొట్ట విత్తనాలను రైతులకు విరివిగా సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని రైతుల వినియోగించుకోవాలని కోరారు. భూములకు కలుపు మందులు చేసే నష్టం గురించి, కలుపు నివారణకు చేపట్టవలసిన మేలైన యాజమాన్యం గురించి జిల్లా వనరుల కేంద్రం ఏఓ వేణుగోపాలరావు వివరించారు. కార్యక్రమంలో రైతుల తో పాటు గ్రామ వ్యవసాయ సహాయకులు వంశీ, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది తిరుమల మరియు వారి కార్యకర్తలు పాల్గొన్నారు.

## యానిమల్‌తో ఎంతో నేర్చుకున్నా: త్రిప్తి దిమ్రి




# అల్లరి నరేశ్ కొత్త సినిమా ప్రారంభం



వరుస సినిమాలతో ప్రేక్షకులను పలకరించే అల్లరి నరేశ్ తాజా సినిమా పూజా కార్యక్రమాలతో ప్రారంభమైంది. మెహర్ తేజ్ దీనికి దర్శకత్వం వహించనున్నారు. ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ వచ్చే వారం నుంచి మొదలుకానున్నట్లు చిత్రబృందం తెలిపింది. 'మీరు అతని కంటి నుంచి తప్పించుకోలేరు' అనే క్యాప్షన్‌తో దీనికి సంబంధించిన ఫొటోలను నిర్మాణ సంస్థ షేర్ చేసింది. నరేశ్ 63వ చిత్రంగా తెరకెక్కనున్న ఇందులో యంగ్ హీరోయిన్ రుహానీ శర్మ కీలకపాత్రలో కనిపించనున్నారు. దీనికి సంబంధించిన మరిన్ని వివరాలను త్వరలోనే వెల్లడించనున్నారు. సితార ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై ఇది రానుంది. దీపికా పదుకొణెతో ఇంటిమేట్ సీన్స్.. భయాందోళనకు గురయ్యా: బాలీవుడ్ నటుడు 'ఆ.. ఒక్కటీ అడక్కు' అంటూ ఇటీవల నవ్వులు పంచిన అల్లరి నరేశ్ ప్రస్తుతం 'బచ్చల మల్లి'తో బిజీగా ఉన్నారు. సుబ్బు మంగదేవి దీన్ని తెరకెక్కిస్తున్నారు. నరేశ్ మాస్ రగ్గడ్ లుక్‌లో మునుపెన్నడూ చూడని విధంగా కనిపించనున్న ఈ చిత్రంలో ఆయన సరసన అమృత అయ్యర్ ఆడిపాడనున్నారు.

యానిమల్'తో సూపర్ సక్సెస్ సొంతం చేసుకున్న నటి త్రిప్తి దిమ్రి. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమె 'యానిమల్ పార్క్' గురించి స్పందించారు. రణ్‌బీర్ కపూర్, రష్మిక జంటగా నటించిన యాక్షన్ డ్రామా 'యానిమల్' ఇందులో జోయాగా కనిపించి యువత మనసు దోచేశారు నటి త్రిప్తి దిమ్రి. తాజాగా ఆమె ఓ ఇంటర్వ్యూలో పాల్గొని.. 'యానిమల్'పై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఆ సినిమా తన కెరీర్‌కు ఏవిధంగా ఉపయోగపడిందనేది చెప్పారు. 'యానిమల్ పార్క్' గురించీ మాట్లాడారు. యానిమల్' నా కెరీర్‌కు ఎంతో ఉపయోగపడింది. దాని తర్వాత నాకు అభిమానులు ఎక్కువయ్యారు. నా గత చిత్రాలను చూస్తున్నారు. అందులో భాగమైనందుకు ఆనందంగా ఉన్నా. ఎంతోమంది గొప్ప నటీనటులతో వర్క్ చేయడం వల్ల ఎన్నో విషయాలు నేర్చుకున్నా. మా చిత్రానికి తీవ్ర విమర్శలు వచ్చినమాట వాస్తవమే. సినీరంగంలో ఇలాంటివి సాధారణమేనని నా భావన. ప్రతిఒక్కరూ ఏదోఒక సమయంలో ఇలాంటివి ఎదుర్కొంటూనే ఉంటారు అని తెలిపారు. నిజం చెప్పాలంటే.. సినీప్రియుల మాదిరిగానే నాక్కూడా 'యానిమల్ పార్క్' ఎప్పుడు మొదలవుతుందో తెలియదు. ఆ సినిమా కథ ఏమిటి? షూటింగ్ ఎప్పటినుంచి ప్రారంభిస్తారు? అనే విషయాలపై ఏమాత్రం అవగాహన లేదని చెప్పారు. 'యానిమల్'ను సందీప్‌రెడ్డి వంగా తెరకెక్కించారు. తండ్రీ తనయుల సెంటిమెంట్‌తో రూపొందించారు. ఇందులో తీవ్ర హింసను ప్రోత్సహించడం ఏం బాలేదంటూ గతంలో పలువురు బాలీవుడ్ దర్శక - నిర్మాతలు, రచయితలు విమర్శలు చేశారు. 'యానిమల్'కు కొనసాగింపుగా 'యానిమల్ పార్క్' రానుంది. 'యానిమల్ పార్క్' చిత్రీకరణను 2026లో ప్రారంభించడానికి సన్నాహాలు చేస్తున్నాం. మొదటిభాగం కన్నా మరింత భారీగా.. హింసాత్మకంగా.. ప్రేక్షకుల ఊహాలకు అందని యాక్షన్ సన్నివేశాలతో దీన్ని తీర్చిదిద్దుతున్నా' అని ఇటీవల ఓ ఇంటర్వ్యూలో సందీప్‌రెడ్డి వంగా తెలిపారు.




# యానిమల్‌ను వీడని విమర్శలు

### క్షమించాలి...మరోమారు ఇలాంటివి చేయనన్నా నటుడు రణ్‌బీర్ కపూర్ స్పందన

'యానిమల్' విడుదలై చాలా రోజులైనప్పటికీ సినీ ప్రముఖులు ఇంకా విమర్శలు చేస్తున్నారు. తీవ్ర హింస, పలు సన్నివేశాల్లో స్త్రీని తక్కువగా చూపించడం ఏం బాగోలేదని ఇటీవల జావేద్ అక్తర్ మరోసారి అసహనాన్ని వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలోనే తన చిత్రానికి వస్తోన్న నెగెటివిటీపై రణ్‌బీర్ కపూర్ తొలిసారి స్పందించారు. ఇది విడుదలయ్యాక.. తాను ఇలాంటి చిత్రంలో నటించడం తమకు ఏమాత్రం నచ్చలేదని పలువురు సినీ ప్రముఖులు చెప్పారన్నారు. ప్రేక్షకులకు వినోదాన్ని అందించడం కోసమే ఈ చిత్రాన్ని తెరకెక్కించాం. కాకపోతే అది తప్పుగా అర్థమైంది. ప్రస్తుతం ఉన్న రోజుల్లో సోషల్ మీడియా నెగెటివిటీని ఎక్కువగా వ్యాప్తి చేస్తుంది. కొంతమంది వ్యక్తులు మాట్లాడుకోవడానికి ఏదో ఒక అంశం కావాలి. అందుకే వాళ్లు ఇదొక స్త్రీ ద్వేషపూరిత చిత్రమని కామెంట్స్ చేశారు. అది నిజం కాదు. అయినప్పటికీ ప్రజల్లోకి ఆ భావన వెళ్లిపోయింది. ఇది విడుదలయ్యాక చాలామందిని కలిశా. ఇందులో నటించకుండా ఉండాల్సింది. నువ్వు యాక్ట్ చేయడం మమ్మల్ని బాధించింది అని చెప్పారు. అలా చెప్పిన వారిలో చాలామంది పరిశ్రమకు చెందినవారే. 'క్షమించాలి. మరోసారి ఇలాంటి సినిమా చేయను' అని బదులిచ్చా . వారి అభిప్రాయాలతో ఏకీభవించను. ప్రస్తుతం గొడవలు పెట్టుకునే దశలో లేను. నా వర్క్ నచ్చలేదని చెబితే.. తదుపరి చిత్రానికి కష్టపడి వర్క్ చేస్తా అని చెబుతా అని రణ్‌బీర్ తెలిపారు. ఇప్పటివరకూ రొమాంటిక్, ప్రేమకథా చిత్రాల్లో నటించా. గుడ్‌బాయ్ రోల్స్ పోషించా. ఈ కథ విన్నప్పుడు భయపడ్డా. బోల్డ్, అడల్ట్ కంటెంట్ ఎక్కువగా ఉందనిపించింది. ప్రేక్షకులు అంగీకరిస్తారా? లేదా? అని టెన్షన్‌కు గురయ్యా. ఇది విడుదలయ్యాక బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లు రాబట్టడమే కాకుండా.. విశేష అభిమానాన్ని సొంతం చేసుకున్నానని తెలిపారు. 'యానిమల్'ను సందీప్‌రెడ్డి వంగా తెరకెక్కించారు. రష్మిక కథానాయిక. త్రిప్తి డిమ్రి కీలక పాత్ర పోషించారు.



# బోనాల కానుకగా నేడు మిస్టర్ బచ్చన్ టీజర్ విడుదల





మాస్ మహారాజా రవితేజ, దర్శకుడు హరీశ్ శంకర్ కాంబోలో వస్తున్న తాజా చిత్రం 'మిస్టర్ బచ్చన్'. 'నామ్ తో సునా హోగా' అనేది ఈ సినిమా ట్యాగ్‌లైన్. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు. భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్‌గా నటిస్తోంది. ఇప్పటికే ఈ మూవీ నుంచి షో రీల్‌తో పాటు పాటలు విడుదల చేయగా ఫుల్ రెస్పాన్స్ వచ్చింది. అయితే ఈ సినిమాను ఇండిపెండెన్స్ కానుకగా ఆగష్టు 15న విడుదల చేయనున్నట్లు చిత్రయూనిట్ ప్రకటించిన విషయం తెలిసిందే. విడుదలకు ఇంకా 18 రోజులే ఉండడంతో ప్రమోషన్స్ వేగం పెంచింది. ఇందులో భాగంగా ఈ మూవీ నుంచి టీజర్ అప్‌డేట్‌ను ప్రకటించింది చిత్రయూనిట్. ఈ మూవీ టీజర్‌ను బోనాల పండుగ కానుకగా ఆదివారం విడుదల చేయనున్నట్లు తెలిపింది. మిరపకాయ్ సినిమా తర్వాత రవితేజ, హరీశ్ శంకర్ కాంబోలో ఈ సినిమా వస్తుండడంతో మూవీపై భారీ అంచనాలు ఉన్నాయి. రవితేజ ఈ చిత్రంలో అమితాబ్‌బచ్చన్ అభిమానిగా కనిపించనున్నాడు. ఈ చిత్రంలో రవితేజ ఇన్‌కమ్ టాక్స్ ఆఫీసర్‌గా కనిపించబోతున్నాడు

# అక్టోబర్ 4న జపాన్‌లో హను-మాన్ విడుదల




తేజ సజ్జా హీరోగా ప్రశాంత్ వర్మ తెరకెక్కించిన చిత్రం 'హనుమాన్' సినిమా జపాన్‌లో రిలీజ్‌కు సిద్ధమైంది. అక్టోబర్ 4న అక్కడి ఈ చిత్రం అలరించనుంది. ఈ విషయాన్ని తెలియజేస్తూ చిత్ర దర్శకుడు ప్రశాంత్ వర్మతాజాగా ట్వీట్ చేశారు. 'విడుదలైన అన్నిచోట్ల సెన్సేషన్ క్రియేట్ చేసిన 'హనుమాన్' ఇప్పుడు జపాన్ ప్రేక్షకుల ముందుకు రానుంది. అక్కడి వారికి వినోదాన్ని పంచనుంది. అక్టోబర్ 4న జపనీస్ సబ్‌టైటిల్ వెర్షన్ విడుదల కానుందని పేర్కొన్నారు. దీనికి హ్యాష్‌ట్యాగ్ జత చేశారు. సూపర్ హీరో కథకు ఇతిహాసాన్ని జోడించి తీసిన ఈ చిత్రంలో తేజ సజ్జా హీరోగా నటించగా.. అమృతా అయ్యర్ కథానాయికగా నటించారు. వరలక్ష్మి శరత్‌కుమార్, వినయ్ రాయ్, గెటప్ శ్రీను, వెన్నెల కిషోర్ కీలక పాత్రల్లో కనిపించారు. రూ.40 కోట్ల వ్యయంతో తెరకెక్కిన ఈ చిత్రం సుమారు రూ.300 కోట్లకు పైగా వసూలు చేసినట్లు ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. ఈ చిత్రానికి 'జై హనుమాన్' రానుందని చిత్రబృందం ఇప్పటికే ప్రకటించింది. 'శ్రీరాముడికి హనుమంతుడు ఇచ్చిన మాటేమిటి?' అనే ప్రశ్నకు సమాధానంగా 'జై హనుమాన్' రూపుదిద్దుకోనుంది. 2025లో ఈ సినిమా విడుదల కానుంది. జనవరి నెలలోనే ప్రీ ప్రొడక్షన్ పనులు మొదలయ్యాయి. 'హను-మాన్' కంటే వందరెట్లు భారీ స్థాయిలో 'జై హనుమాన్' ఉంటుంది. సీక్వెల్‌లో తేజ సజ్జా హీరో కాదు. హనుమంతు పాత్రలో కనిపిస్తాడు. హీరో ఆంజనేయ స్వామి. ఆ పాత్రను స్టార్ హీరో చేస్తారు అని ప్రశాంత్ ఓ ఇంటర్వ్యూలో చెప్పారు.



# అవినీతిపై విచారణకు సిద్ధమా.?

## - హరీష్‌కు రేవంత్ సవాల్



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ బడ్జెట్ చర్చ సందర్భంగా ప్రభుత్వంపై హరీష్‌రావు చేసిన కామెంట్స్‌పై సీఎం రేవంత్ రెడ్డి సీరియస్ అయ్యారు. నోరు తెరిస్తే చాలు అబద్దాలతో రెచ్చిపోతున్నారని వాస్తవాలు తెలుసుకొని రికార్డులు సరిచేయాలని స్పీకర్‌కు విజ్ఞప్తి చేశారు. "హరీష్ రావు సభను సభ్యులు తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారు. మోటార్లకు మీటర్ల విషయంలో వాళ్లేదో కేంద్రంతో నిలబడి కొట్లాడినట్లు మాట్లాడుతున్న%వ%రు. ఇది అబద్ధం వారి తప్పులను కప్పి పుచ్చుకోవడానికి సభలో బుకాయించడం సరికాదు. ఈ విషయంలో రికార్డులను సవరించాల్సిన అవసరం ఉంది. మీటర్ల విషయంలో గత ప్రభుత్వం చేసుకున్న ఒప్పందాలను సభ ముందు ప్రవేశపెడుతున్నా. ఆరు నెలల్లో డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్ఫార్మర్స్ వద్ద మీటర్లు బిగిస్తామని 4 జనవరి 2017న ఒప్పందం చేసుకున్నారు. ఈ ఒప్పందంపై అధికారులు అజయ్ మిశ్రా, రఘుమా రెడ్డి, ఏ.గోపాల్ రావు సంతకం పెట్టారు. మోదీ ప్రభుత్వంతో ఆనాడు ఆరు నెలల్లోగా డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్ఫార్మర్స్‌కు మీటర్లు బిగిస్తామని కేసీఆర్ ఒప్పందం కుదుర్చుకున్నారు. సభలో నోరు తెరిస్తే అబద్ధాలు మాట్లాడుతున్న హరీష్ రావు వారి హయాంలో జరిగిన ఒప్పందాలను చదువుకుని మాట్లాడాలి. అని రిక్వెస్ట్ చేశారు. అబద్ధాలతో హరీష్ రావు ఊకదంపుడు ఉపన్యాసం ఇస్తున్నారన్నారు. ప్రజలను మభ్య పెట్టాలని చూస్తే వారు నమ్మడానికి సిద్ధంగా లేరని చెప్పారు. "ప్రజలు శిక్షించినా వాళ్ల ఆలోచన మారలేదు అదే ఊకదంపుడు ఉపన్యాసాలు ఇస్తున్నారు. లక్షల కోట్ల విలువైన ఔటర్ రింగ్ రోడ్డును రూ.7వేల కోట్లకే తెగనమ్మారు. గొర్రెల స్కీం పేరుతో కోట్ల రూపాయలు దండుకున్నారు. గొప్ప పథకం అని చెప్పిన బతుకమ్మ చీరల్లోనూ అవినీతికి పాల్పడ్డారు. ఆడబిడ్డల సెంటిమెంట్ నూ దోపిడీకి ఉపయోగించుకున్నారు. కురుమ, యాదవుల సోదరులను అమాయకులను చేసి కోట్లాది రూపాయలు దోచుకున్నారు. కాళేశ్వరం ఖర్చు విషయంలోనూ గతంలో ఒకటి చెప్పి ఇప్పుడు రూ.94వేల కోట్లు అని చెబుతున్నారు. ఆని ఫైర్ అయ్యారు. తెలంగాణ వ్యాప్తంగా బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఎన్ని భూములు అమ్మిందో లెక్కలు తీద్దామా అని సవాల్ చేశారు. "మీరు ఎన్ని వేల కోట్ల విలువైన భూములు అమ్మిర్రో లెక్క తీద్దాం. అప్పుల లెక్కలు చెబుతున్నారు కానీ అమ్ముకున్న లెక్కలు చెప్పడంలేదు. పదేళ్లయినా పాలమూరుకు చేసిందేం లేదు. 20లక్షల కోట్లకు పైగా ఖర్చుపెట్టినా పాలమూరు ప్రాజెక్టులు పూర్తి కాకపోవడానికి కారణం వీళ్లు కాదా? రంగారెడ్డి జిల్లాను ఎడారిగా మార్చారు. గోదావరి జలాలు సముద్రంలో కలుస్తున్నా రంగారెడ్డి జిల్లాపై నిర్లక్ష్యం వహించారు. రంగారెడ్డి జిల్లా ఆస్తులు అమ్ముకున్నారు కానీ జిల్లాకు సాగు నీరు ఇవ్వలేదు. ప్రజలు బీఆరెస్ కు గుండుసున్నా ఇచ్చినా బుద్ధి మారకుండా ఇలా మాట్లాడటం సరైంది కాదు. అని రేవంత్ సూచించారు. బీఆర్ఎస్ నిజాయితీ పాలన అందించి ఉంటే బతుకమ్మ చీరలు, కేసీఆర్ కిట్స్, గొర్రెల పంపిణీ పై విచారణకు సిద్ధంగా ఉన్నారో లేదో చెప్పాలని సవాల్ చేశారు రేవంత్ రెడ్డి.

# ఒక్క రూపాయి తీసుకురాని వాళ్లు

# కేంద్ర మంత్రులుగా మనకు అవసరమా.?

## - మంత్రి పొన్నం ప్రభాకర్ సంచలన వ్యాఖ్యలు

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో హైదరాబాద్ నగర మౌలిక సదుపాయాలకు రూ.10 వేల కోట్లు కేటాయించినందుకు సీఎం, డిప్యూటీ సీఎంలకు రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ధన్యవాదాలు తెలిపారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా నగర అభివృద్ధికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిధులు కేటాయించినట్లు తెలిపారు. అసెంబ్లీలోని మీడియా పాయింట్ వద్ద పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తెలంగాణ పైన వివక్ష చూపుతుందన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, బీఆర్ఎస్ నేతలపై విమర్శలు గుప్పించారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి హైదరాబాద్ నుండి ప్రాతినిధ్యం వహిస్తున్నారని , గతంలో టూరిజం మంత్రిగా ఉన్నపుడు కూడా హైదరాబాద్ కోసం ఒక్క రూపాయి తీసుకురాలేదంటూ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. స్మార్ట్ సిటీ వస్తే రాష్ట్ర ప్రభుత్వం విజ్ఞప్తి మేరకు హైదారాబాద్ నుండి కరీంనగర్ కు మార్చారు. ఆనాడు కరీంనగర్ కు స్మార్ట్ సిటీ అవసరం ఉందని కానీ హైదరాబాద్ కి అదనంగా స్మార్ట్ సిటీ తేవడానికి పెరుగుతున్న జనాభా కి అనుగుణంగా నీటి వనరులను పెంచడానికి చారిత్రాత్మక హైదారాబాద్ హెరిటేజ్, టూరిజం , ఆర్కియాలజీ ద్వారా అభివృద్ధి చేయడానికి ఒక్క రూపాయి కూడా తీసుకురాలేదని మండిపడ్డారు.

### - మీ చిత్త శుద్ధి నిరూపించుకోండి

హైదరాబాద్ లో జీహెచ్ఎంసీ, హెచ్ఎండిఏ ,మెట్రో వాటర్ వర్క్స్ సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కార్పోరేషన్ దాంతో పాటు హైదారాబాద్ లో మెట్రో అభివృద్ధి పనులకు ఆర్థిక లేమి తో కాంట్రాక్టర్లకు ప్రస్తుతం డబ్బులు చెల్లించలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. నూతనంగా హైడ్రా, మూసి ప్రక్షాళన , మెట్రో ఇతర అంశాలకు 10 వేల కోట్లు కేటాయించారన్నారు. రాష్ట్ర ప్రభుత్వమే రూ.10 వేల కోట్లు ఇచ్చిందని కేంద్ర ప్రభుత్వం నుండి గ్రాంట్ల రూపంలో గాని లేదా స్థానిక సంస్థలను బలోపేతం చేయడానికి రాష్ట్రం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న కేంద్ర మంత్రులు ఎన్ని నిధులు తీసుకొచ్చారని ప్రశ్నించారు. ఇక్కడి నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న కేంద్ర మంత్రులు బడ్జెట్ సవరణ ల ద్వారా హైదారాబాద్ అభివృద్ధికి, తెలంగాణ అభివృద్ధికి నిధులు తెచ్చి మీ చిత్తశుద్ధి నిరూపించుకోవాలన్నారు.

### - స్పెషల్ ప్యాకేజీ ఇవ్వాల్సిందే

హైదరాబాద్ అభివృద్ధికి స్పెషల్ ప్యాకేజీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎస్ఆర్డిపి ,ఎస్ఎన్డీపీ ద్వారా రోడ్ల నిర్మాణాలు , నాళాల పునరుద్ధరణ చేపట్టడానికి ప్రత్యేక నిధులు కేటాయించాలన్నారు. తాగు నీటికి అమృత్ పథకం కింద నిధులు కేటాయించాలని కోరారు. ఇళ్ల నిర్మాణానికి, వీధి వ్యాపారులకు సాయం చేసేందుకు కృషి చేయాలని కోరారు. కేంద్ర మంత్రులు బండి సంజయ్ , కిషన్ రెడ్డి లు బడ్జెట్ చాల బాగుంది అందరికీ ఆమోదయోగ్యంగా ఉందని చెప్తున్నారు మీ నియోజకవర్గాలకు ఏం తేలేని మీకు కేంద్ర మంత్రులుగా ఉండే అర్హత ఉందా అని ప్రశ్నించారు.కేంద్ర ప్రభుత్వం ఒక రూపాయి కూడా ఇవ్వలేదు. బీజేపీ నేతలు ఏం ముఖం పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా కార్యక్రమాలు చేస్తున్నారని మండిపడ్డారు.

### - విభజన హామీలు నెరవేర్చాలి

రాష్ట్ర విభజన హామీలకు సంబంధించి.. తెలంగాణ ప్రయోజనాల నిమిత్తం రాష్ట్రం ఏర్పడినప్పటి నుండి నిరుద్యోగులు ఇబ్బందులు పడుతున్నారు. రాష్ట్రంలో నిరుద్యోగ యువత కోసం స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. కేంద్రం సహకారం చేసే అవకాశం ఉన్నప్పటికీ మాటలకే పరిమితం అవుతున్నారన్నారు. ఇంకా సమయం మించి పోలేదని బడ్జెట్ సెషన్ లోనే కేంద్ర నాయకత్వాన్ని ఒప్పించాలన్నారు. అవసరమైతే రాష్ట్ర ప్రభుత్వం నుండి మా ప్రతినిధి బృందం రావడానికి సిద్ధంగా ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వాన్ని నిధులు అడగడానికి తమకు ఏం నామోషీ లేదన్నారు. ఫెడరల్ సిస్టమ్ లో అది తమ హక్కు గా భావిస్తామన్నారు. రాష్ట్రం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న కేంద్ర మంత్రులు ముందుకు వచ్చి నిధులు తేవడానికి



సంబంధించి చొరవ చూపెట్టాలని కోరారు.

### - కాంగ్రెస్ హయాంలోనే ఎల్లంపల్లి పూర్తి

బలహీన వర్గాల రిజర్వేషన్లకు ఇబ్బందులు లేకుండా గ్రామపంచాయతీ ఎన్నికలకు వెళ్తున్నామని చెప్పారు. గతంలో బిల్లుల విషయంలో మోదీ ప్రభుత్వానికి కేసీఆర్ మద్దతు ఇచ్చి, నీతి ఆయోగ్ సమావేశానికి వెళ్లకుండా ఉన్నారంటూ విమర్శించారు. కేంద్ర బడ్జెట్పై తెలంగాణకు జరిగిన అన్యాయంపై నీతి ఆయోగ్ సమావేశానికి వెళ్లకుండా నిరసన తెలుపుతున్నామని వెల్లడించారు. ఇది ఇలా ఉంటే కాంగ్రెస్ హయాంలోనే ఎల్లంపల్లి ప్రాజెక్టు పూర్తి అయిందని అన్నారు. తుమ్మిడిహెట్టి వద్ద ప్రాజెక్టు కట్టకపోవడం వల్ల రాష్ట్రానికి భారీగా నష్టం వాటిల్లిందన్నారు. విహారయాత్రలకు వెళ్లినట్లు బీఆర్ఎస్ నేతలు కాళేశ్వరం ప్రాజెక్టుకు వెళ్లారని ఎద్దేవా చేశారు. రైతులను కాపాడే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అంటూ స్పష్టం చేశారు.

# పులివర్తి నానిపై హత్యాయత్నం కేసు

## - బెంగళూరులో చెవిరెడ్డి మోహిత్ రెడ్డి అరెస్ట్

తిరుపతి (ప్రశ్న న్యూస్) చంద్రగిరి వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని తిరుపతి పోలీసులు బెంగళూరులో అరెస్టు చేశారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో తన ప్రత్యర్థి, టీడీపీ అభ్యర్థి పులివర్తి నానిని హత్య చేసేందుకు ప్లాన్ చేశారని చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కుమారుడు చెవిరెడ్డి మోహిత్ రెడ్డిపై అభియోగాలున్నాయి. పులివర్తి నానిపై దాడి సమయంలో ఆయన గన్ మెన్ కు తీవ్ర గాయాలయ్యాయి. గన్ మెన్ గాల్లోకి కొన్ని రౌండ్లు కాల్పులు జరపడం తెలిసిందే. ఏపీలో పోలింగ్ ముగిసిన తర్వాత స్ట్రాంగ్ రూముని పరిశీలించడానికి వెళ్లిన పులివర్తి నానిపై మోహిత్ రెడ్డి వర్గీయులు ప్లాన్ ప్రకారం దాడి చేశారని టీడీపీ శ్రేణులు ఆరోపించాయి. కారు కెమెరాల్లో అందుకు సంబంధించిన విజువల్స్ నమోదయ్యాయి. టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నానిపై హత్యాయత్నం కలకలం రేపడం తెలిసిందే. టీడీపీ నేత పులివర్తి నానిపై హత్యాయత్నం కేసులో చంద్రగిరి పోలీసులు ఆ సమయంలోనే కొంత మందిని అరెస్టు చేశారు. కానీ ఈ దాడికి అసలు సూత్రధారి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి అని పోలీసుల దర్యాప్తులో తేలింది. కాల్ రికార్డుతో పాటు ఆయన దాడి సమయంలో ఎస్వీయూ దగ్గరే ఉన్నారని ఆధారాలు దొరికినట్లు సమాచారం. దీంతో ఆయనపై చంద్రగిరి పోలీసులు హత్యాయత్నం కేసు నమోదు చేశారు. ఈ విషయం తెలిసి హైకోర్టులో ముందస్తు బెయిల్ పిటిషన్ ను మోహిత్ రెడ్డి దాఖలు చేశారు. కోర్టు మోహిత్ రెడ్డి బెయిల్ పిటిషన్‌ను తిరస్కరించింది. అప్పట్నుంచి మోహిరెడ్డి అదృశ్యమయ్యాడు. తన కుమారుడ్ని అరెస్టు చేస్తారని తెలిసిన తర్వాత చెవిరెడ్డి అసలు పులివర్తి నానికి గాయాలు కాలేదని వింత వాదనకు తెరతీశారు. ఈ క్రమంలో మోహిత్ రెడ్డిని అరెస్టు చేసేందుకు పోలీసులు ప్రత్యేక బృందాలను నియమించారు. బెంగళూరులో ఉన్నట్లుగా సమాచారం అందడంతో అక్కడికి వెళ్లి మోహిత్ రెడ్డిని చంద్రగిరి పోలీసులు అరెస్టు చేశారు. ఏపీకి తరలించి, అనంతరం తిరుపతి కోర్టులో మోహిత్ రెడ్డిని మేజిస్ట్రేట్ ఎదుట ప్రవేశపెట్టనున్నారు.



# వికసిత్ భారత్ లక్ష్యంగా కేంద్ర బడ్జెట్

## - కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)**వికసిత్ భారత్ లక్ష్యంగా కేంద్ర బడ్జెట్ 2024-25 రూపొందించడం జరిగిందని కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం, ప్రజా పంపిణీ, పునరుత్పాదక ఇంధన మంత్రి ప్రహ్లాద్ జోషి తెలిపారు.బిజెపి తెలంగాణ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ బడ్జెట్‌లో, ప్రదాని మోడీ నేతృత్వంలోని ఎన్డిఏప్రభుత్వం ఉపాధి, నైపుణ్యం, ఓటీఇలు మరియు మధ్యతరగతిపై ప్రధాన దృష్టి సారించింది. దేశ ప్రజలందరి అభివృద్ధి సంక్షేమమే తమ ప్రభుత్వ లక్ష్యం.పేదల అభ్యున్నతి కోసం ప్రధాని నరేంద్ర మోదీ కృషి చేస్తున్నారు.బడ్జెట్ లో రైతుల శ్రేయస్సు కోసం అనేక నిర్ణయాలు తీసుకున్నాం.ఉత్పాదకత, వ్యవసాయం, యువతకు ఉపాధి వంటి ప్రధాన అంశాలకు బడ్జెట్‌లో ప్రాధాన్యత ఇచ్చాం. గత యూపీఏ ప్రభుత్వం స్వామినాథన్ కమిటీ సిఫార్సులను అమలు చేయలేదు.దేశంలోనే అతిపెద్ద పథకం పీఎం గరీబ్ కళ్యాణ్ అన్న యోజన కింద ఉచిత రేషన్‌ను మరో ఐదేళ్లు పొడిగించడం గొప్ప విషయం.2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను వ్యవసాయం, దాని అనుబంధ రంగాలకు రూ. 1.52 లక్షల కోట్లు కేటాయించడం జరిగింది.వాతావరణానికి అనుగుణంగా కొత్తగా 109 అధిక దిగుబడినిచ్చే వంగడాలను రైతుల సాగు కోసం విడుదల చేయబడతాయి. తెలంగాణలో రైల్వే ప్రాజెక్టల కోసం రూ.5336 కోట్లు కేటాయింపు.రాష్ట్రంలో 40 రైల్వే స్టేషన్లు అమృత్ భారత్ స్టేషన్లుగా అభివృద్ధి చేయబడుతున్నాయి.గేమ్ చేంజర్ గా నిలిచే హైదరాబాద్ రింగ్ రోడ్ ప్రాజెక్ట్‌తో సహా రూ. 60 వేల కోట్ల విలువైన రహదారులను తెలంగాణలో నిర్మించడం జరుగుతోంది.రాష్ట్ర ప్రభుత్వం భూములు కేటాయిస్తే మరిన్ని రోడ్లు విస్తరణ చేస్తాం. రామగుండంలో ఎరువుల కర్మాగారాన్ని పునరుద్ధరించాం.గతంలో తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వం పీఎం ఆవాస్ యోజన పథకాన్ని అమలు చేయలేదు.సీఎం నీతి ఆయోగ్ సమావేశాన్ని బహిష్కరించడం సరికాదు. ముఖ్యమంత్రికి ఏవైనా విభేదాలు ఉంటే.. తన అభిప్రాయాన్ని నీతి ఆయోగ్ సమావేశానికి హాజరై తెలపాలి.గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఇదే విధంగా వ్యవహరించినందునే అసెంబ్లీ , పార్లమెంట్ ఎన్నికల్లో వారి స్థానం ఏంటో ప్రజలు తెలియజేసేలా తీర్పునిచ్చారు.

# బిఆర్ఎస్ హయాంలో 5వేల మందికి డబుల్ పెన్షన్లు

## - ఆధారాలతో బయటపెడతానన్న మంత్రి సీతక్క



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్):** తెలంగాణ అసెంబ్లీలో మాటల యుద్ధం నడిచింది. బడ్జెట్ పై ఎమ్మెల్యే హరీశ్ రావు ప్రభుత్వంపై విమర్శిలు గుప్పించారు. ఇందుకు ధీటుగా ప్రభుత్వంలోని ఎమ్మెల్యేలు, మంత్రులు అంతే ధీటుగా సమాధానమిచ్చారు. ఈ క్రమంలోనే మంత్రి సీతక్క బీఆర్ఎస్ హయాంలో ఎన్నో అవినీతి అక్రమాలు జరిగాయని వాటన్నిటిని సరిచేస్తూ వస్తున్నామని చెప్పారు. పింఛన్ల విషయంలో ఎన్నో అవకతవకలు జరిగాయని తెలిపారు. 5 వేల మందికి డబుల్ పెన్షన్లు ఇచ్చారని చెప్పారు. అలాంటి వారి జాబితాను కూడా ప్రకటిస్తామని అన్నారు. ఆనాడు దివాళా తీయించి, అక్రమాలు చేసిన వారు ఇప్పుడు మాట్లాడుతున్న తీరు దారుణం అంటూ విమర్శలు గుప్పించారు. ఈ వ్యాఖ్యలకు హరీశ్ రావు స్పందిస్తూ తాము సరిగ్గా చేయలేదు కాబట్టే ప్రజలు తమను ప్రతిపక్షంలో కూర్చోబెట్టారని చెప్పారు.

# దళిత ముఖ్యమంత్రి హామీ ఏమయ్యింది

### - చీల్చి చెండాడుతానన్న ఆయన ఎక్కడ

### - హరీష్ రావుకు కోమటిరెడ్డి కౌంటర్



**హైదరాబాద్(ప్రశ్న న్యూస్) :** తెలంగాణ అసెంబ్లీలో బడ్జెట్ పై చర్చ సందర్భంగా కాంగ్రెస్ , బీఆర్ఎస్ నేతల మధ్య మాటలయుద్ధం నడుస్తోంది. మంత్రి కోమటిరెడ్డి, మాజీ మంత్రి హరీశ్ ఒకరిపై ఒకరు తీవ్ర విమర్శలు చేసుకున్నారు. కోమటిరెడ్డిని హాఫ్ నాలెడ్జ్ అని హరీశ్ రావు అన్నారు. తెలంగాణ ప్రజలకు కోమటిరెడ్డి క్షమాపణ చెప్పాలన్నారు. దీనిపై సీరియస్ అయిన కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి...అసలు హరీశ్ కు నాలేడ్జే లేదని కౌంటర్ ఇచ్చారు. ఆకారాం పెరిగింది కానీ తెలివి లేదన్నారు. హరీశ్ క్షమాపణ చెప్పాలని అన్నారు. 24 గంటల కరెంట్ ఎక్కడ ఇచ్చారో హరీశ్ చెప్పాలని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రశ్నించారు. నల్లగొండ జిల్లాలో ఓ సబ్‌స్టేషన్ పరిశీలనకు వెళ్లి లాగ్ పరిశీలిస్తే బండారం బయటపడిందని అన్నారు. దీంతో సబ్‌స్టేషన్లలో ఆనాటి ప్రబుత్వం లాగ్ బుక్కులను లాగేసుకుందని అన్నారు. బీఆర్ఎస్ నేతలు పచ్చి అబద్దాలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. దళితుడిని సీఎంను చేస్తానన్న కేసీఆర్ ఎందుకు చేయలేదన్నారు. డబుల్ ఇల్ల సంగతేంటని ప్రశ్నించారు. హరీశ్ మాటలు దెయ్యాలు వేదాలు వల్లించినట్టు ఉందన్నారు. కేసీఆర్ రాలేకనే హరీశ్ ను సభకు పంపించారని చెప్పారు. సభలో ప్రభుత్వాన్ని చీల్చి చెండాడుతానన్న కేసీఆర్ సభకు రాలేదన్నారు. కేంద్ర బడ్జెట్ పై కేసీఆర్ ఎందుకు స్పందించలేదన్నారు. అబద్దాలు, గారడీలంటేనే బీఆర్ఎస్ అని చెప్పారు. హరీష్ రావు బ్జడెట్ పై కాకుండా రాజకీయాలు సభలో మాట్లాడుతున్నారని అన్నారు. ఉద్యమంలో కేసీఆర్ దళితున్ని సీఎం చేస్తా అన్నారు. దళితున్ని సీఎం చేయకపోతే తలనరుక్కుంటా అన్నారు. బీఆర్ఎస్ పాలనలో ఒక్క హామీ నెరవేర్చలేదన్నారు. బడ్జెట్‌పై చీల్చి చెండాడుతా అన్నారు కేసీఆర్.. ఈరోజు ఏం చీల్చుతారో అని నేను అసెంబ్లీకి వచ్చాను కానీ కేసీఆర్ రాలేదన్నారు. కేసీఆర్‌కు సభకు రావాలంటే భయం.. అందుకే వీళ్లను పంపాడన్నారు. గతంలో హరీష్ రావు ఒక డమ్మీ మంత్రి అన్నారు. కేసీఆర్ సభుకు రాలేక హరీష్ రావును పంపారని అన్నారు. బీఆర్ఎస్ నేతలు వచ్చి పచ్చి అబద్దాలు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 24 గంటల కరెంట్ ఎక్కడిచ్చారో చెప్పాలని ప్రశ్నించారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588